ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD. ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126
Regd. H. 309

ఉదయం*

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ :- గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాజువల్. 249 సెం.మీ. వరకు సెం.మీ. రూ 4-00
కంట్రాక్టు 250 సెం.మీ 12 నెలలకు 2-00
కంపెనీ, టెండరు, కోర్టునోటీసులు ,, 5-00
కంపెనీ అభివృద్ధి వ్యాసాలు సెం.మీ రు. 4-00
ప్యాసల్స్: క్యాజువల్ రు 30/-
కంట్రాక్టు 120 ప్యాసల్స్ - 12 నెలలు రు. 25/-
(సర్‌ఛార్జి 10% అదనం)
వివరాలకు:- అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)



సంపుటి 12 : సంచిక 25 * సికింద్రాబాద్ 27—10—1971 బుధవారం * 6 పేజీలు 13 పైసలు

ఐక్యరాజ్య సమితినుండి తైవాన్‌ను తొలగించి కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం

అల్బేనియా తీర్మానానికి జనరల్ అసెంబ్లీలో అత్యధిక మెజారిటీ

ఉభయ దేశాలకు స్థానం కలిగించడానికి అమెరికా చేసిన యత్నాల వైఫల్యం

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 26
(రాయిటర్, ఎ పి; ఎ ఎఫ్ పి)

ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రాతినిధ్యాన్ని పెకింగ్ ప్రభుత్వానికి కల్పించి, సమితినుండి తైవాన్‌ను బహిష్కరిస్తూ జనరల్ అసెంబ్లీ తీర్మానించినది. అల్బేనియా ప్రతిపాదించిన తీర్మానంపై గత రాత్రి జరిగిన వోటింగ్‌లో అనుకూలంగా 76 వోట్లు, వ్యతిరేకంగా 35 వోట్లు వచ్చాయి. 17 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

అమెరికా అభ్యంతరాన్ని తోసిపుచ్చి, ప్రధాన తీర్మానాన్ని ఆమోదించినపుడు జనరల్ అసెంబ్లీ సభామందిరం హర్షధ్వానాలతో కరతాళ ధ్వనులతో మార్మోగినది. మావో దుస్తులవంటి దుస్తులు ధరించిఉన్న టాంజానియా ప్రతినిధులు తమ స్థానాలలో పరిగి గంతులేసి ఆనందం ప్రకటించగా భారత, పాకిస్తాన్, సిరియా, క్యూబా, అల్బేనియా ప్రతినిధులు చేతులుపైకెత్తి నవ్వుతూ హర్షం ప్రకటించారు సోవియట్ ప్రతినిధి జాకబ్ మాలిక్, యారప్‌దేశాల ప్రతినిధులు కొత్తసభ్యుణ్ణి స్వాగతించారు

తీర్మానంపై వోటు తీసుకోవడానికి కొన్ని నిమిషాలముందుగా తైవాన్ విదేశాంగ మంత్రి చు షుకాయ్, ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు వాకౌట్ చేశారు ఐక్యరాజ్యసమితితో తమ దేశం తెగతెంపులు చేసుకున్నదని ప్రతినిధివర్గ సభ్యుడొకరు చెప్పారు.

తీర్మానం నెగ్గిన తర్వాత అల్బేనియా ఉపవిదేశాంగమంత్రి వేదికపుడు ప్రసంగిస్తూ, వోటింగ్ ఫలితం శాంతి కాముక ప్రజలకు విజయమని, అమెరికాకు ఘోర పరాజయమని అన్నారు

పెకింగ్‌కు ఉత్కాంటు కేబుల్

జనరల్‌అసెంబ్లీ తీర్మానం ఆమోదించిన తర్వాత ఒక గంటలోగా, తీర్మానంపూర్తి పాఠాన్ని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పెకింగ్‌లో చైనావిదేశాంగశాఖకు కేబుల్‌ద్వారా పంపారు.

ఐక్యరాజ్యసమితికి ప్రతినిధి పదాన్ని పంపడం గురించి తమ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చైనా అత్యాలిక విదేశాంగమంత్రి చిపెంగ్‌ఫి పెకింగ్‌లో నేటిరాత్రి ప్రకటించారు.

చైనా ప్రజారిపబ్లిక్‌ను మాత్రమే చైనా ప్రతినిధిగా పరిగణించాలనీ తాంగ్‌తైషేక్ ప్రతినిధులను సమితినుండి తక్షణం బహిష్కరించాలని కోరుతున్న తీర్మానాన్ని అల్బేనియా, అల్జీరియా, మరి 20 దేశాలు కలసి ప్రతిపాదించాయి

అమెరికా అభ్యంతరం

తైవాన్‌ను బహిష్కరించాలన్నది ముఖ్యమైన విషయమనీ, అందుచేత యీ ప్రతిపాదనకు ముడిపడి రెండుపంతుల మెజారిటీ అవసరమని విపక్షాలు అమెరికా మరి బలపరుస్తున్నాయి. ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయినది తీర్మానానికి వ్యతిరేకంగా 59 వోట్లు, అనుకూలంగా 55 వోటు వచ్చాయి, 15 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు ఈ తీర్మానానికి సభ్యదేశాల మద్దతు సంపాదించడానికి అమెరికా శాశ్వత ప్రతినిధి జార్జిబుష్ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు తీర్మానాన్ని బలపరుస్తామని మాట యిచ్చినవారు తమ మాటనునిలుపుకోలేదని అమెరికా, తైవాన్ వర్గాలవారు అన్నారు టీమన్, మొరాకో, టునీసియా కాతార్, స్పెయిన్‌లను ఉద్దేశించి వారు ఆ విధంగా అన్నారు అమెరికా తీర్మానంపై వోటింగ్ ప్రారంభంకావడానికి ముందు అమెరికా ప్రతినిధి విలేకరులతో మాట్లాడుతూ, స్వల్పమెజారిటీతో తమ తీర్మానం గెలుస్తుందనే ఆశాభావం వెలిబుచ్చారు,

అమెరికా తమ తీర్మానానికి మద్దతుసేకరించే నిమిత్తం, వ్యవధి కల్పించడానికై తీర్మానంపై వోటింగ్‌ను మంగళవారం నాటికి వాయిదా వేయాలన్న సూచనతో సౌదీ అరేబియా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా జనరల్ అసెంబ్లీ తోసిపుచ్చినది

చైనాతో సమాన్యగా ఏర్పడడమా లేక స్వతంత్ర దేశంగానే ఉండడమా అనే అంశంపై తైవాన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరిగేవరకు, తైవాన్ సభ్యత్వాన్ని కొనసాగిస్తూ, పెకింగ్‌కు సభ్యత్వం కల్పించాలన్న ప్రతిపాదనతో సౌదీ అరేబియా ప్రవేశపెట్టిన మరో తీర్మానం కూడా వీగిపోయినది

ఆ మీదట ప్రధాన తీర్మానంపై జరిగిన వోటింగ్‌లో అల్బేనియా తీర్మానానికి మూడింట రెండుపంతుల మెజారిటీ లభించడం, అమెరికాకు పరాజయం సంభవించడం గమనార్హం.

వోటింగ్ ప్రారంభంకావడానికి ముందు తైవాన్ విదేశాంగ మంత్రి చౌషుకాయ్ తమ ప్రతినిధివర్గం వాకౌట్ చేస్తుందని ప్రకటిస్తూ, ఐక్యరాజ్యసమితి స్థాపక సభ్యులలో ఒకటైన చైనా రిపబ్లిక్ (తైవాన్) ప్రపంచ సంస్థ నుండి వైదొలగడానికి నిశ్చయించుకున్నదని చెప్పారు

రెండవ ప్రపంచ యుద్ధంలో లక్షలాది స్త్రీ, పురుషులు ప్రాణాలు కోల్పోయిన అనంతరం ఐక్యరాజ్యసమితిని నెలకొల్పారని ఆయన అన్నారు పెకింగ్ ప్రభుత్వం అక్రమ చర్యలు జరిపినదనీ, జనరల్ అసెంబ్లీలో యిప్పుడు జరుగుతున్నది కొన్ని సంవత్సరాలక్రితం పెకింగ్‌లో రెడ్‌గార్డుల చర్యలను జ్ఞాపకానికి తెస్తున్నదని చెప్పినమీదట తమ ప్రతినిధివర్గ సభ్యులతో కలసి వాకౌట్ చేశారు

వోటింగ్ వివరాలు

పెకింగ్ ప్రభుత్వానికి స్థానం కల్పించి, తైవాన్‌ను బహిష్కరించాలని కోరుతున్న అల్బేనియా తీర్మానానికి అనుకూలంగా జనరల్ అసెంబ్లీలో యీ కింది దేశాలు

(మిగతా 2వ పేజీలో)

తైవాన్ దిగ్భ్రాంతి

తైపే, అక్టోబర్ 26 (ఎ పి)

పెకింగ్ ప్రభుత్వానికి ఐక్యరాజ్యసమితిలో ప్రాతినిధ్యం కల్పించి, తైవాన్‌ను బహిష్కరిస్తూ జనరల్ అసెంబ్లీలో తీర్మానం ఆమోదించిన కొద్దిక్షణాల అనంతరం తైవాన్ ఉన్నతాధికారి సమావేశం ఏర్పాటు చేశారు.

జనరల్ అసెంబ్లీలో వోటింగ్ ఫలితం తమందరికీ దిగ్భ్రాంతి కలిగించినదనీ యిట్టి పరిణామాన్ని తాము ఊహించనైనా లేదని విదేశాంగశాఖ అధికారి ఒకరు అన్నారు

ఐక్యరాజ్యసమితిలో తమకుఆశాభంగం కలిగిందని మరొక అధికారి వ్యాఖ్యానించారు. తైవాన్ ప్రతినిధి జనరల్ అసెంబ్లీ నుండి వాకౌట్ చేసిన సంఘటనను ప్రస్తావించి, సమితి సభ్యత్వం లేనప్పటికీ తాము పోరాడుతామని ఆయన అన్నారు

అత్యవసర కృషిమా వేళానిధి ప్రభుత్వం పాయుక్తుడు, ప్రధానకార్యదర్శి తైవాన్ గోపాలపాయకులు హాజరైనట్టు తెలుస్తున్నది. ప్రెసిడెంట్ చాంగ్ కైషేక్ సమావేశానికి హాజరైనదీ, లేనిదీ తెలియలేదు.

బ్రెజ్నేవ్‌కు నిరసన సందేశాలు చేసినందుకు విద్యార్థుల అరెస్టు

పారిస్, అక్టోబర్ 26 (ఏ ఎఫ్ పి)

లాంచస్ ఎర్రీస్‌పద్ద పోలీసు కాపలాను ఛేదించుకొని రష్యా నాయకుడు బ్రెజ్నెవ్‌కు ఒక ఉత్తరాన్ని అందచేయ యత్నించిన యువకునిని పోలీసులు అరెస్టు చేశారు.

మరో 22 మందినికూడా అసభ్య నినాదాలు చేసినందుకు నిర్బంధించినట్టు పోలీసులు ప్రకటించారు అరెస్టయిన వారందరూ యూదు విద్యార్థి ఫ్రంట్ సభ్యులని తెలుస్తున్నది.

బ్రస్సెల్స్ విమానాశ్రయంలో బెల్జియం ప్రధాని ఎస్కెన్స్, ప్రధాని ఇందిరా గాంధీకి స్వాగతం చెప్పినప్పటి దృశ్యం

బెల్జియం పర్యటనను ముగించుకొని ప్రధాని ఇందిర వియన్నా చేరిక

ఏ రాజకీయ పరిష్కారమైనా బాంగ్లాదేశ్ ప్రజలకు సమ్మతం కావాలని స్పష్టీకరణ

వియన్నా, అక్టోబర్ 26 (పిటి, రాయిటర్)

ఆస్ట్రియా రాజధానిలో మూడు రోజుల పాటు గడిపేందుకు ప్రధానిశ్రీమతిఇందిరా గాంధీ నేడు వియన్నా చేరుకున్నారు అమెరోపు పర్యటనలో ఇదిరెండవ మజిలీ

భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రయాణం చేస్తున్న ప్రత్యేక విమానం వియన్నాలోని షిప్‌చాట్ విమానాశ్రయంలో దిగి ది

విజయోత్సాహంగా బెల్జియం పర్యటన సమాప్తి

బ్రస్సెల్స్: బాంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ ప్రభుత్వం జరుపుతున్న క్రూరాలు అంతం కావాలని బెల్జియం దేశం అత్యంత ఆసక్తితో అర్థాపేక్షిస్తున్నప్పటికీ బెల్జియం ప్రభుత్వం మాత్రం ఉచ్చితమైన పైఖరిలో ముందుకు రావడానికి సిద్ధంగా లేదు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సభ్యత్వం కలిగి ఉండటంవల్ల బెల్జియం ప్రభుత్వం ఈ పైఖరినిఅవలంబించి ఉంటుంది

ప్రధాని మూడు రోజులపాటు బెల్జియం రాజధానిలో గడిపి నేడు తమ పర్యటనను ముగించుకొని వియన్నాకు బయలుదేరుతున్న సందర్భంగా ఈ అభిప్రాయం కలిగినది

శ్రీమతి గాంధీ పర్యటనవల్ల బాంగ్లాదేశ్ విషయంలో బెల్జియం ప్రభుత్వపైఖరి కొంత పురోగమించినట్లు భారతీయ వర్గాలు అభిప్రాయ పడినవి శ్రీమతిగాంధీ ఇక్కడికి చేరినరోజున ఆమె గౌరవార్థం బెల్జియంలో బెల్జియం ప్రధాని గాస్టోన్‌ఎస్కెన్స్ ప్రసంగంలో ఈభావం ధ్వనించినది

పరిస్థితిపట్ల ఎస్కెన్స్ తమ ఆందోళనను వ్యక్తంచేస్తూ భారతదేశంలో తలదాచుకున్న తూర్పుబెంగాల్ శరణార్థులు తమ స్వస్థలాలకు తిరిగివెళ్లే విధంగా సమస్యకు రాజకీయ పరిష్కారమార్గం అన్వేషించాలన్నారు

తూర్పుబెంగాల్ ప్రజలకుఅనుకూలంగా ఏకరంగంగా ప్రకటనచెయ్యడానికిబెల్జియం ప్రభుత్వం వెనుకాడినప్పటికీ, పరిశీలకులు, ప్రజలలో అలాంటి అభిప్రాయంలేదు ఇక్కడి వార్తాపత్రికల రిపోర్టులు బాంగ్లాదేశ్ ప్రజలకు సంపూర్ణంగా సహకరిస్తున్నట్టు కానవచ్చాయి

వియన్నాకు బయలుదేరబోయేముందు నేడు పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ భారత పాకిస్తాన్ సరిహద్దులో ఏర్పడిన ఉద్రిక్త వాతావరణాన్ని చక్కదిద్దే చెప్పారు

అయితే పరిస్థితులలో సంఘటనలో ఏరూపం ధరిస్తాయో చెప్పడానికి, పత్రికా ప్రతినిధులు ఎన్నివిధాల ప్రశ్నించినప్పటికీ ఆమె నిరాకరించారు యుద్ధానికి దారితీసే ఏలాంటి చర్యనూ భారత ప్రభుత్వం తీసుకోబోదని ఆమె ఉద్ఘాటించారు

పాకిస్తాన్ ప్రభుత్వం ఎన్నికల్వింపు పర్యటనలు జరిపిన భారత ప్రభుత్వమూ భారత ప్రజలూ అత్యంత ఓటిమిని పసిగట్టారని ఆమె చెప్పారు

పాకిస్తాన్‌లో సంప్రదింపులు జరిపి విఫల

(మిగతా 2వ పేజీలో)

విశాఖ సత్యాగ్రహుల పట్ల సానుభూతిగా నాగిరెడ్డి నిరాహార దీక్ష

హైదరాబాద్, అక్టోబర్ 26 (పి టి ఐ.)

విశాఖపట్నం జిల్లా జైలులోఉన్న సత్యాగ్రహులకు కొన్ని సౌకర్యాలను ఉపసంహరించడలోపడం పట్ల నిరసనగా ఉద్యమకారుడు శ్రీ తరిమెలనాగిరెడ్డి ముదీరాబాద్ జైలులో నేడు నిరాహారదీక్ష ప్రారంభించారు

శ్రీ నాగిరెడ్డి మరి 29 మంది అతివాదులపై హత్యలు దహనకాండకు పాల్పడ్డారనే నేరంపై హైదరాబాద్ అదనపు సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరుగుతున్నసంగతి పాఠకులకు విదితమే.

"యుద్ధం సంభవిస్తే బాధ్యత పాకిస్తాన్‌దే"

రక్షణ మంత్రి జగజీవన్‌రామ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (యు.ఎన్.ఐ)

భారత పాకిస్తాన్ దేశాలమధ్య యుద్ధమే సంభవమయ్యే పక్షంలో దాని పూర్తిబాధ్యత పాకిస్తాన్‌దేనని రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ అన్నారు.

భారతదేశం ఎప్పుడూ శాంతినే కాంక్షిస్తుందని అనేక దేశాలలో ఏకకాలంలో టెలివిజన్‌లో ప్రసారమైన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

"మేము యుద్ధాన్ని కాంక్షించము అందువల్లనే ప్రధాని తన నిర్దిష్ట కార్యక్రమాలకనుసరించి విదేశాల పర్యటనను నిర్ణయించుకున్నారు"అని శ్రీ జగజీవన్‌రామ్ స్పష్టం చేసారు

"భారతదేశం ఎప్పుడూ రక్షణ విధానాన్నే అవలంబించింది మాదేశంపై ఎవరైనా దాడిచేసే పక్షంలో మేము సరిహద్దు ప్రాంతంలో లేదా భారత భూభాగంలోనే దానిని ఎదుర్కొనవలసేది రక్షణ విధానం కాదు అక్రమంగా దాడిజరిపినవారిని వారి భూభాగంలోనికి మేము తరిమివేస్తాం అది వారిపై దాడిచేయడం ఎంతమాత్రం కాజాలదు"అని శ్రీ జగజీవన్‌రామ్ స్పష్టం చేసారు

బంగ్లాదేశ్‌లో ఇటీవల పాకిస్తాన్ చేసిన ప్రకటనపై ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై సమాధానం చెపుతూ "మేము యుద్ధాన్ని కోరము ఎవరైనా మాపై దాడిచేసే పక్షంలో మేము వాటిని ఎదుర్కొంటాము"అని ఆయన అన్నారు

తూర్పుబెంగాల్ ఎన్నికల ఫలితాలను అమలుపరచకపోవడం యాహ్యాఖాన్ నిరాకరించడమే ఈ సమస్యకు మూలకారణమని ఆయన అన్నారు ఆ ప్రాంతంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి బదులు సైనిక నియంతలు ముజిబుర్ రహమాన్‌సుఅరెస్టు చేసారని బంగ్లాదేశ్‌లో సైనికులను ప్రవేశపెట్టారని ఆయన అన్నారు

అయితే 90 లక్షల మందికిపైగా శరణార్థులను భారతదేశానికి తరిమివేసి భారత ఆర్థిక రంగంపై దెబ్బతీయడానికి యాహ్యాఖాన్ ప్రయత్నించి ఉండకపోతే ఎన్నికల ఫలితాల అమలుపట్ల భారత దేశానికి అంత ఆసక్తి ఉండేదికాదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ ప్రజలను సైనిక నియంత ఇంకా తరిమివేస్తూనే ఉన్నారనీ, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధులు కొన్ని ప్రదేశాలను స్వాధీనపరచుకునే పక్షంలో పూర్తి యుద్ధాన్ని ప్రకటిస్తామని యాహ్యాఖాన్ భారత దేశాన్ని బెదిరించారని కూడా శ్రీ రామ్ చెప్పారు

ఈబెదిరింపుచేతలనుఅనుకూలంగాఆయన సైన్యాలను పశ్చిమ సరిహద్దులకి పంపించారనీ ఏదేశ రక్షణ మంత్రైనా ఈ పరిస్థితుల్లో రక్షణ చర్య తీసుకోక తప్పదని శ్రీ జగజీవన్‌రామ్ స్పష్టంచేసారు.

ప్రజల మద్దతు

సరిహద్దు రాష్ట్రాలలోని ప్రజలు నైతిక సహాయాన్ని సైనికులకు అందజేస్తున్నారనీ, పిరోజ్‌పూర్‌లో టీదుకాణాలు తరిచి సైనికులకు సరఫరా చేస్తున్నారనీ సరిహద్దుకు ఈవలనుండి అందిన వార్తలు తెలుపుతున్నవి

అయితే సాధారణప్రజలలో అసంతృప్తి బాగా పెరిగి పోయినట్టు సరిహద్దు అవతలి వార్తలవల్ల తెలుస్తున్నది

మైనారిటీలపై పాక్ సైనికాధికారుల నిఘా

పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలోని మైనారిటీలపై పాక్ సైనికాధికారులు నిఘా పెట్టున్నారనీ బాలామందిని అరెస్టు చేసారని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌లో అనేకమంది ప్రత్యేకంగా థార్‌పార్‌కర్, నున్‌గోద్ జిల్లాలలో ప్రజలు తమ నివాస గృహాలను, పంట పొలాలను వదిలేసి పారిపోతున్నట్టు జోధ్‌పూర్ విలేకరి తెలియజేస్తున్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రకటన

జైపూర్, (పిటిఐ)

గంగానగర్, బార్మేర్, బికానీర్ సరిహద్దు ప్రాంతాలలో పాకిస్తాన్ సైన్యాలు పెద్దఎత్తున మోహరించి ఉన్నాయని సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి వచ్చిన రాజస్థాన్ ముఖ్యమంత్రి బర్కతుల్లాఖాన్ ప్రకటించారు

జైసాల్మార్ విభాగంలో నాలుగురోజుల క్రితం పాక్‌సైనికులు మన సరిహద్దు రక్షణ దళాలపై కాల్పులు జరిపినట్టు తెలుస్తున్నది.

మన సరిహద్దుదళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ప్రాణనష్టం జరుగలేదు.

కేంద్రానికి మితవాద కమ్యూనిస్టుపార్టీ మద్దతు

పాకిస్తాన్ మనదేశంపై దాడి చేసే పక్షంలో దేశరక్షణకోసం కేంద్ర ప్రభుత్వానికి తమపార్టీ పూర్తినహాయ సహకారాలు అందజేయగలదని మితవాద కమ్యూనిస్టు పార్టీ నేడు ప్రకటించింది

తూర్పు బెంగాల్ ఎన్నికలలో గెలుపొందిన ప్రతినిధులకు అభినందనీయం గాని దేదీ బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం కావాలనే అభిప్రాయంలో తమపార్టీ ఏకీభవిస్తున్నదని ఇక్కడ జరుగుతున్న పార్టీ కేంద్ర కార్యవర్గం సమావేశం అభిప్రాయపడినట్టు ఈ ప్రకటనలో తెలియజేసారు

అయితే ఈ ప్రతినిధులు, మేము బలపడుతున్నట్టుబంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని ఇదివరకే ప్రకటించారని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు

సమితి సర్దుబాటు పట్ల ఢిల్లీ వర్గాల సంతృప్తి

న్యూఢిల్లీ అక్టోబర్ 28

ఐక్యరాజ్యసమితిలో పెకింగ్ ప్రభుత్వానికి న్యాయంగా లభించవలసిన స్థానాన్ని సమితి కల్పించినందుకు భారత ప్రభుత్వం ఆనందిస్తున్నదని ఢిల్లీలో జారీ చేసిన అధికార ప్రకటనలోతెలుపుతున్నది 1949 నుండి భారత దేశం యీ ప్రతిపాదనను బలపరుస్తున్న కారణంగా జనరల్ అసెంబ్లీలో వోటింగ్ ఫలితం భారతదేశానికి సంతృప్తి కలిగించినది.

చైనా ప్రజా రిపబ్లిక్ సమితి సభ్యత్వం స్వీకరించడంతో ప్రపంచ సంస్థలో మరింత పూర్తి ప్రాతినిధ్యం ఏర్పడి సమితి కార్యకలాపాలలో వాస్తవికత, నూతన శక్తి ఏర్పడుతుందనే ప్రపంచ శాంతికి ప్రపంచ దేశాలమధ్య అవగాహనకు చైనా తోడ్పడుతుందని దృఢంగా విశ్వసిస్తున్నామని ఆ ప్రకటనలో చెప్పారు.

ప్రధాని ఇందిరాగాంధీ హర్షం

బ్రస్సెల్స్, అక్టోబర్ 26
(ఎ ఎఫ్ పి, పి టి ఐ.)

ఐక్యరాజ్యసమితిలో పెకింగ్ ప్రభుత్వానికి స్థానం యిచ్చినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు హర్షం ప్రకటిస్తూ యీ సమస్యపై భారతదేశం పెక్కు సంవత్సరాలనుండి వాదిస్తున్నదని చెప్పారు

చైనా అంచే కొందరికి గిట్టకపోయినా, ప్రపంచ దేశాలలో ఎక్కువ జనాభా కలదైనాను విస్మరించడం సహేతుకం కాబోదని భారతదేశం ఎల్లప్పుడూ భావించిందని శ్రీమతి ఇందిరాగాంధీ పత్రికా ప్రతినిధులు సమావేశంలో చెప్పారు

పార్లమెంటు ఓటిని మాత్రమే పాలిస్తున్న కొమింటాంగ్ ప్రభుత్వం అమెరికా మద్దతుతో ఐక్యరాజ్యసమితిలోఇరవైఏళ్ళుగాతిష్ఠవేసుకొని ఉన్నస్థానాన్ని కోల్పోయి చైనాలో మిగతా భూభాగమంతటినీ పాలిస్తున్నప్పటికి ఇంత వరకు ఈ స్థానం లభించని పెకింగ్ కమ్యూనిస్టుప్రభుత్వానికి సమితిలో నేడు ప్రాతినిధ్యం లభించడం పట్ల దేశంలోని అన్ని రాజకీయవర్గాలు హర్షం ప్రకటించినవి

ప్రపంచంలోని మెత్తం ప్రజలందరికీ ప్రాతినిధ్యంవహించేటట్టుగా ఐక్యరాజ్యసమితి రూపొందాలంటే కమ్యూనిస్టుచైనాకు ప్రాతినిధ్యం ఇవ్వడం అవసరమని భారతదేశం ఇంత కాలంగా చెస్తున్న వాదన ఎంత సబబైనదో ఇప్పుడు రుజువైనది

మార్క్సిస్టు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ ఈ పరిణామంపై వ్యాఖ్యానిస్తూ ఇది శాంతి కాముక శక్తులకు విజయమని రెండు చైనాల అస్తిత్వం గురించి వాదించే వారికి మోర పరాజయమనీ సమితిలో చైనా లేనిదే ఏ ప్రపంచ, సమస్యను పరిష్కరించ జాల

మిగతా 2వ పేజీలో)

మధ్యప్రదేశ్ మంత్రుల రాజీనామాలసమర్పణ

అధిష్ఠానవర్గం ఆదేశానుసారం మంత్రివర్గ పునర్నిర్మాణానికి శకారంభం

భోపాల్, అక్టోబర్ 26 (పిటిఐ)

మధ్యప్రదేశ్‌లో శ్రీ శ్యామచరణ్ శుక్లా మంత్రివర్గంలో సభ్యులుగా ఉన్న 40 మంది నేడు తమ రాజీనామాలను ఆయనకు సమర్పించారు మంత్రివర్గాన్ని పునర్నిర్మించడానికి ముఖ్యమంత్రికి స్వేచ్ఛ నివ్వడానికి వారు ఈ విధంగా చేశారు నేడు మంత్రివర్గం సమావేశమై ఇందుకు సంబంధించి నిర్ణయం తీసుకున్నది

అసంతృప్త వర్గానికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని, మంత్రుల సంఖ్యను తగ్గించాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు అధిష్ఠానవర్గం సలహా మేరకు చర్య తీసుకుంటున్నారు.హరిజనులు, ఆదివాసులు వెనుకబడిన వరాలవారు అయిన మంత్రులు ఇప్పటి మంత్రివర్గంలో 20 మంది ఉన్నారు వారి సేవ్వరినీ తొలగించరాదని అధిష్ఠానవర్గం ముఖ్యమంత్రిని ఆదేశించిన దని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల పరిశీలన

వచ్చేనెలారంభంలో విస్తృత పాతిపదికపై సమావేశం

న్యూఢిల్లీ అక్టోబర్ 26 (పి టి ఐ)

రానున్న ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించడానికి ఎన్నికల కమిషన్ తొలిసారిగా ఎన్నికల అధికారుల సమావేశం వచ్చేనెల ఆరంభంలో ఏర్పాటు చేస్తున్నది

ఇదివరకు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులే ఎన్నికల వ్యవహారాలు చర్చించే వారు అఖిల భారత స్థాయిలో ఎన్నికల అధికారుల సమావేశం జరగలేదు

ఈ సారి ఎన్నికల సందర్భంగా ప్రవేశపెడుతున్న వోటర్ల గుర్తింపు పత్రాలను మెరుగుపరచే విషయం ఈ సమావేశంలో పరిశీలిస్తారు ఈ గుర్తింపు పత్రాన్ని మొదట మామూలు కాగితంపై అచ్చువేశారు కాని దానిని గట్టి అట్టవంటిదానిపై ముద్రించే అవకాశాలు పరిశీలిస్తారు

హరిజనులు ఇతర బడుగువర్గాల వారిని బెదరించి అవకాశం లేకుండా చేయడానికి వారి వాడలలోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే విషయం పరిశీలిస్తారు ఏ వోటరు రెండు కిలోమీటర్లను మించి వెళ్లకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయాలన్న నిర్ణయం ఇదివరకే ఉన్నది

ఎన్నికల వార్తల ప్రసార సౌకర్యాలను మెరుగు పరచడానికి రాష్ట్ర రాజధానులను ఢిల్లీలో టెలెక్స్ ద్వారా అనుసంధానం చేయడం, వోట్ల లెక్కింపు, బ్యాలెట్ పత్రాల భద్రత గురించిమాదా చర్చించారు

హర్యానా మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం ఓటమి

చండిగఢ్, అక్టోబర్ 26

శ్రీబన్సీలాల్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం హర్యానా విధానసభలో నేడు మూజువాణీవోటుతో ఓడిపోయినది తీర్మానంపై ఆరున్నర గంటలసేపు చర్చ జరిగినది

పాకిస్తాన్ మరో దౌత్యాధికారి తిరుగుబాటు

లండన్, అక్టోబర్ 26 (రాయిటర్)

హైదరాలోని పాకిస్తాన్ దౌత్యాధికారి శ్రీఫజల్ కరీం నిన్న తమ పదవిని విడిచిపెట్టి విమానంలో లండన్ చేరుకునిదాంగ్లాదేశ్‌కు విధేయత ప్రకటించారు.

ఫిర్యూబిన్ చర్చలు సమాప్తి

న్యూఢిల్లీ అక్టోబర్ 26 (పి టి.ఐ)

రష్యా విదేశాంగ మంత్రి ఫిర్యూబిన్ భారత పాకిస్తాన్ సరిహద్దులలో ఏర్పడిన ఉద్రిక్తతపై అధికారులతో చర్చలు ముగించుకొని ఢిల్లీ మాస్కో బయలుదేరుతున్నారు

చర్చలపై సంయుక్త ప్రకటన ఆయన వెళ్లిపోయిన తర్వాత వెలువడగలదని తెలుస్తున్నది

పంచాంగం

బుధవారం, అక్టోబరు 27

స్వస్తిశ్రీ దాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర కార్తీకశుక్ల అష్టమి రాత్రి గం. 11.02 నిలవరకు. తదుపరి నవమి ఉత్తరాషాఢ రాత్రి గం 11.68 నిలవరకు తర్వాత శ్రవణం వర్జ్యం మధ్యాహ్నం గం. 8-55 నిలనుండి గం. 6-30 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ వసతియందు మార్పులకూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాటక, చలనచిత్రరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపార రంగం:- వెండి బంగారములు స్థాకులు. షేర్ల ధర తగ్గును సూనెలు, నూనె గింజలు, పత్తి, జనపనార, యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

బుధవారం, 27 అక్టోబరు 1971

చీల్చిచెండాడే గోళ్లున్న "శాంతిపావురం"

ఆయన అంచనా నిజమైతే చాలా సంతోషం:- నూటికి నూరుపాళ్లూ కానక్కరలేదు;- బాహుళ్యంగా యథార్థమని రేపటి పరిణామాలు రుజువు చేసినా చాలును:- మన జాతి జనావళిలో దేశాభిమానులు అంతకంటె ఆశించేదేమున్నది?

"జాన్‌గ్రిగ్" అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు, నిశిత మేధావి, నిర్భయ విమర్శకుడు, మానవతావాది, తన దేశంలోని ఒక గణనీయ వార్తాపత్రికలో వ్యాసంవ్రాస్తూ, భారతఉపఖండంలో యుద్ధజ్వాల రగుల్కొనే ప్రమాదం వచ్చిందని ప్రపంచరాజ్యాలను హెచ్చరించాడు;- సాయుధ సంఘర్షణ రాకండా శాంతిని పరిరక్షించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు ఇంతవరకూ ఎనలేని ఓర్మి వహించారన్నాడు;- ప్రస్తుతం ఆమె విదేశ పర్యటన శాంతిరక్షణకు ఆఖరిప్రయత్నమని పలుకుబడి రాజ్యాల వారందరూ గ్రహించాలన్నాడు;- శ్రీమతి గాంధీగారు చివరిసారిగా చేస్తున్న విశ్వప్రయత్నం విఫలమైతే, తదనంతరం రాబోయే అంతర్జాతీయ వ్యాప్త దారుణ పరిణామాలకు పలుకుబడి రాజ్యాల పరిపాలకులే పూర్తిగా బాధ్యత వహించాలని స్పష్టంగా "వార్నింగ్" యిచ్చాడు.

పలుకుబడి రాజ్యాల అధినేతలు ఇంతవరకూ కళ్లూ, చెవులూ, మూసుకున్నారు;- ఇకనైనా తెరుస్తారా? వారికి అంతరాత్మలంటూ ఉంటే అవి నిద్రపోయాయి:- ఇప్పటికైనా మేల్కొంటాయా?

జాన్‌గ్రిగ్ "అంచనా" దేనికి సంబంధించినది? ఆ ప్రసక్తి దేనికి?

ఎందుకంటే, ఆయన వ్యాసంలో ఒకచోట యిలా వ్రాశారు:-

"... శ్రీమతి గాంధీ నిస్సంకోచముగా
శాంతి పావురం:- సాయుధ సంఘర్షణ
నివారించడానికి సర్వశక్తులూ ధారపోసి
బ్రహ్మాండమైన త్యాగం చేస్తున్నారు;- ఐతే
ప్రపంచ రాజ్యాలు ఒక ముఖ్యాంశాన్ని
గ్రహించాలి:- శాంతి పావురానికి
చీల్చి చెండాడే గోళ్లు కూడా ఉన్నాయని
తెలుసుకోవాలి:- శాంతికృషి విఫలమైతే,
సంఘర్షణకు వెనుకాడే భీరుత్వం ఆమెలో
అణుమాత్రమూ లేదు;- పలుకుబడి
రాజ్యాల అధినేతలు తస్మాత్ జాగ్రత."

అంతర్జాతీయ రాజకీయ పరిభాషలో "పావురం" శాంతికి చిహ్నం;- అదొక సంకేతం;- శాంతి మహాసభల ప్రతాలు చేసేటప్పుడు కొందరు నాయకులు పావురాలు ఎగరవేస్తూంటారు

జాన్‌గ్రిగ్ అంచనా నిజమేనా?- అవసరం వచ్చినప్పుడు "చీల్చి చెండాడగలిగే గోళ్లు" శ్రీమతి గాంధీ అనే పావురానికి ఉన్నాయా? ఉంటే సంతోషం- వాటిని ప్రధాని యింతవరకూ కాంగ్రెస్‌పార్టీ రాజకీయాలలో అద్భుతంగా వినియోగించారు;- ప్రత్యర్థులను చీల్చి చెండాడి అనేక విజయాలు సాధించారు;- వైదేశిక విధానంలో ఇంతవరకూ వాటిని ఉపయోగించలేదు;- విదేశాల రాబందుల గోళ్లే నేటికీ మన దేశాన్ని రక్కుతున్నాయి.

ఆఖరి ప్రయత్నంగా శ్రీమతి గాంధీగారు పశ్చిమ రాజ్యాలు పర్యటించి, బాంగ్లా సమస్య పరిష్కారం ఆసియా శాంతికి తక్షణావసరమని వివరిస్తున్నారు:- వాళ్లు కదులుతారా?- కేవలం ప్రకటనలతో తమ బాధ్యత ముగిసిందనుకుంటారా?

యాహ్యా నియంత కుతంత్రాలన్నీ యింతవరకూ అద్భుతంగా ఫలించాయి:- కోటిమంది కాందిశీకులను మన దేశానికి "విరాళం" యిచ్చాడు;- లేదా కాందిశీకుల రూపంలో పరోక్షంగా దాడి జరిపాడు;- బాంగ్లాదేశ్‌లో యాహ్యానియంత ముష్కర సైనికులు అమానుష కృత్యాలకు స్వస్తి చెప్పడం కలలోమాట;- భయంకర వాతావరణాన్ని సాంద్రతర చేస్తూంటే చాలు, కాందిశీకులు మన దేశానికి నిరంతరం ప్రవహిస్తూంటారు;- బాంగ్లాదేశ్ జనసంఖ్య ఎంత పలచబడితే యాహ్యా నియంతకు అంత సదుపాయంగా ఉంటుంది.

యాహ్యా నియంత క్రమక్రమంగా గాలివాటాన్ని తెలుసుకుని, వ్యూహం మార్చుతున్నాడు;- సరిహద్దులకు అటూయిటూ ఉద్రేకాలు పెంచుతూ, కవ్విస్తాడు;- బెదిరిస్తాడు.- అంతేగాని బాహాటంగా పెద్ద యెత్తున దాడిచేసే పొరపాటు చెయ్యడనిపిస్తున్నది.- ప్రపంచాభిప్రాయం తనకు వ్యతిరేకంగా ఉందని తెలుసును.-ఐతే, చెప్పదగిన రాజ్యాల పాలకులు సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావడంలేదు;- జోక్యం చేసుకునే అభిలాష వాళ్లకింతవరకూలేదు- బాహాటంగా దురాక్రమణకుతలపడితే, దుష్పరిణామాలురావచ్చును;- తనకు కావలసినవన్నీ ప్రస్తుతం హాయిగా లభిస్తున్నాయి;-బాంగ్లాదేశ్ చేతిలోనుండి జారిపోలేదు- తన స్వాధీనంలోనే ఉంది;- అమెరికా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు,- ఆయుధాలు యథేచ్ఛగా సరఫరా చేస్తున్నాయి- సోవియట్ రష్యా పాలకులు మన చేతులు కట్టబడేశారు;- "ఓమ్ శాంతిశ్శాంతిశ్శాంతిః" అంటున్నారు;- ఉడుంబడిక ఫలితం ప్రస్తుతం అదొక్కటే:- సోవియట్ విదేశాంగ మంత్రి ఢిల్లీలో తిష్ఠవేసి కూర్చున్నాడు:- దేనికి?- మనం తొందర పడకండా అడ్డుతగలడానికి;- ఇలాంటి పరిస్థితిలో యాహ్యా నియంతకు కలిగే నష్టమేమిటి?

సరిహద్దు కాల్పులు జరిపిస్తున్నాడు;- మన ప్రజలు మరణిస్తున్నారు- ఉద్రేకాలు చల్లారకండా ఆ మాత్రం వేడిచాలును:

అతడికి కావలసినదేమిటి?- కాందిశీకుల పోషణభారాన్ని భరించలేక, మనమే చర్యతీసుకోవాలి;- లేదా, మరో కోటి మంది కాందిశీకులు వచ్చినా భరించాలి.- చివరకు ఆర్థికంగా దివాళా తీస్తామా?- ఐతే మరీ మంచిది: శుష్కించిన భారతదేశం అతడికి మరింత హాయినిస్తుంది.

భారం వదిలించుకోవాలంటే, రెండే రెండు మార్గాలున్నాయి;- ఒకటి:- పశ్చిమ రాజ్యాలవారూ, రష్యా, అమెరికా పాలకులూ, ముందుకు వచ్చి, యాహ్యానియంత మెడలువంచి, బాంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపింపచెయ్యాలి;-అంతవరకూ కలగ చేసుకోవాలనే ఆలోచన ప్రపంచ రాజ్యాలలో ఎవరికీ నేటివరకూ లేదు;- ముమ్ముందు రాబోదు;- రెండు:- మనమే ఆయుధ బలం ప్రయోగించి, యాహ్యా కబంధ హస్తాల నుండి బాంగ్లాదేశ్‌ను విడిపించాలి.

అప్పుడు ప్రపంచ రాజ్యాలు మనమీద విరుచుకుపడతాయి;- మనం "యుద్ధోన్మాదుల"మనీ, దురాక్రమణచేశామనీ హాహాకారాలు సర్వత్రా వినిపిస్తాయి;- సంఘర్షణ ఎంతవరకూ విస్తరిస్తుందో, మనల్ని నిరోధించడానికి ఎవరెవరు రంగంలోకి దిగుతారో చెప్పలేము.

మూడో మార్గం లేకండా "డిప్లొమసీ" నడిపిస్తున్నాడు యాహ్యా నియంత;- పశ్చిమ రాజ్యాలు ఉలకవు, పలకవు.

బాంగ్లా సమస్యకు "రాజకీయ పరిష్కారం" కావాలనే "చిలక పలుకు" మినహా మరొకమాట అనడంలేదు;- దానికి అర్థమేమిటో పరిష్కారాన్ని ఎవరు సాధిస్తారో, చెప్పరు.

మనం ముందుకు చొచ్చుకుపోవడానికి వీల్లేదు;- రక్షణమంత్రి జగజీవన్‌రామ్ గారు మహావీరుడివలె మీసం దువ్వుతూ,- "పాక్ సేనలు మన భూభాగంమీద దాడిచేస్తే, మన తడాఖా చూపిస్తాము;- వెంటనే వాళ్ల ప్రాంతాలను ఆక్రమించుకుంటాము;-యీసారి వాటినీ ఖాళీచేసే ప్రశ్నలేదు:- ఎవరుచెప్పినానసరే!" అని ఉండుండి ప్రకటిస్తున్నారు:- జనావళికి హామీ యిస్తున్నారు బాగుంది.

ఒక వేళ యాహ్యానియంత దాడి చెయ్యకపోతే?

ఇంతవరకూ వచ్చిన, యికముందు రాబోయే,-కాందిశీకులు శాశ్వతంగా మన దేశంలో ఉండిపోతారా?

మనం దాడి చెయ్యాలని యాహ్యా నియంతా, అతడు దురాక్రమణకు తలపడితే, ప్రపంచ రాజ్యాల సానుభూతి మన ప్రక్క ఉంటుందిగనుక, బాంగ్లాదేశ్‌కు విమోచనం కలిగించి, కాందిశీకులను వారి స్వదేశానికి పంపించవచ్చునని మనమూ, ఎదురుచూస్తూ కూర్చున్నాము.

ఏది ఎలా ఉన్నా, కనీసం డిసెంబరు నెలాఖరులోగా కాందిశీకుల భారాన్ని వదిలించుకోలేకపోతే, మన ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుంది;-ప్రజల ఓర్మి హరిస్తుంది;-1972 మార్చిలో 10 రాష్ట్రాల విధానసభలకు జెనరల్ ఎన్నికలు జరుగుతాయి;-కాందిశీకుల పోషణకోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నవంబరు 15 నుండి పన్నుల భారాన్ని అధికం చేయబోతున్నాయి;-ముందుదారి తెలియకండా, అంధకారంలో యిలా ఎంతకాలం బాధపడాలి? ప్రపంచ రాజ్యాలు సహాయం చేస్తే మంచిదే;-లేదా,సమస్యను మనప్రభుత్వమే స్వశక్తితో పరిహరించాలి;-శ్రీమతి గాంధీ అనే శాంతి పావురానికి చీల్చిచెండాడే గోళ్లు ఉన్నాయనే అంచనా నిజమైతే సంతోషం;- దేశంలో వ్యాపించిన అసంతృప్తిని ప్రధాని కూడా ఎంతకాలం అణిచిపెట్టగలరు?

శ్రావ్యమైన ఆందోళన

త్రివేంద్రం అక్టోబర్ 26

కేరళ సచివాలయం ముందు 150 మంది సంగీతకారులు నేడు అత్యంత శ్రావ్యమైన నిరసన ప్రదర్శనలు జరిపారు. సుమారు వంద మంది స్త్రీలు, 50 మంది పురుషులు కలిసి సచివాలయం చేతువద్ద ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ జరిపిన ఈ ప్రదర్శనలు పెద్ద సంఖ్యలో జనాన్ని ఆకర్షించినవి

ప్రదర్శకులు వూట్, వయొలిన్ ఇత్యాది వాద్యాలతో గంటకొద్దీ పాటలు పాడినారు వీరంతా కేరళ సంగీత విద్యార్థుల సంఘంసభ్యులు. స్కూళ్ళలో సంగీతోపాధ్యాయుల పదవుల రద్దుకు పిరీ నిరసన తెలిపారు వాద్యకారులనుండి పోలీసులు వాద్యాలు లాక్కోగా ప్రక్క వాద్యాలు లేకుండానే 8 గంటల సేపు పాటలు పాడటం మాత్రం ఆపకుండా వారు తమఆందోళనను సాగించారు

కొండాలక్ష్మణ్. బాపూజీ లింగయ్య అధికార కాంగ్రెస్‌లో ప్రవేశం

హైదరాబాద్, అక్టోబర్ 26 (యు ఎన్ ఐ)

మాజీమంత్రి కొండాలక్ష్మణ్ బాపూజీని విధానపరిషత్తుసభ్యులు బొజ్జా లింగయ్యను నేడు అధికార కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు.

వీరిని అధికార కాంగ్రెస్‌లో చేర్చుకొనడాన్ని అనుమతిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు డి సంజీవయ్య నుండి లేఖ అందినదని రాష్ట్ర అధికార కాంగ్రెస్ కార్యదర్శి కైపాల్‌రెడ్డి తెలిపారు

ఇందిరా గాంధీ విదేశాల పర్యటన

(1వ పేజీ తరువాయి)

దాన్ని పరిష్కరించుకోవడానికి బందులు ప్రపంచ దేశాల పర్యటనకు ఎందుకు బయలుదేరినట్టు? అని ఒక పాకిస్తానే విలేకరి ప్రశ్నించగా, పర్యటన కార్యక్రమాన్ని చాలా ముందుగానే నిర్ణయించామనీ, రద్దు చేసినట్లయితే దురభిప్రాయాలకు తావేర్పడేదనీ ఆమె సమాధానం చెప్పారు. సంప్రదింపులకు భారతదేశం సర్వదా సంసిద్ధంగా ఉన్నదని అయితే అందుకు మొదట ఒక ప్రాతిపదిక ఏర్పడాలని ఆమె వివరించారు. ప్రస్తుత సమస్య పాకిస్తాన్ సైనిక పాలకులకూ, బాంగ్లాదేశ్ ప్రజలకూ సంబంధించినది కనుక, వారే దాని పరిష్కరించుకొనవలసి ఉన్నదని ఆమె స్పష్టం చేశారు.

ఆరవైనిమిషాలు సాగిన పత్రికాగోష్ఠిలో భారత పాకిస్తాన్ దేశాల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతే ప్రాధాన్యతవహించినప్పటికీ ఒక విలేకరి, ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రవేశం పట్ల వ్యాఖ్యానించ వలసిందిగా ప్రధానిని కోరారు భారతప్రభుత్వ వైఖరి నలైనదేనని సమితిలో చైనాకు సభ్యత్వం లభించడం రుజువుచేసినదని శ్రీమతి గాంధీ సమాధానం చెప్పారు. రాజకీయ విభేదాలు ఎన్ని ఉన్నప్పటికీ, చైనావంటి దేశానికి సభ్యత్వాన్ని నిరాకరిం చడం అవాస్తవిక ధోరణి అని భారతదేశం మొదటినుండీ అభిప్రాయపడుతున్న సంగతిని ఆమె గుర్తుచేశారు

బెల్జియం ప్రధానితో నేడు భారత ప్రధాని అరవై నిమిషాలసేపు చర్చలు జరిపారు నేటి చర్చలలో బాంగ్లాదేశ్ సమస్యపైన, భారత బెల్జియం దేశాల ఆర్థిక సహకారంపైన జరిగాయి

మారిటేనియా, మెక్సికో, మంగోలియా మొరాక్కో, నేపాల్, హాలెండ్, నైజీరియా నార్వే, పాకిస్తాన్, యెమెన్ రిపబ్లిక్, పెరూ పోలెండ్ పోర్చుగల్ రుమేనియా, రువాండా, సెనెగల్, సిరాలియోన్, సింగపూర్, సోమాలియా, సుడాన్, స్వీడన్, సిరియా, టోగో, ట్రినిడాడ్, టోబాగో, టునీసియా, టర్కీ, ఉగాండా, ఉరుగ్వే, సోవియట్ యూనియన్, బ్రిటన్, టాంజానియా యెమెన్, యుగోస్లావియా జాంబియా

తీర్మానానికి వ్యతిరేకంగా వోటువేసిన దేశాలు: ఆస్ట్రేలియా, బొలీవియా, బెజిల్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చాడ్, కాంగో రిపబ్లిక్, కోస్టారికా, దహోమీ, డొమినికన్ రిపబ్లిక్, ఎల్ సాల్వడార్, గబోన్, గాంబియా, గోట్ మాల, హైటి, హోండురాస్, ఐవరీకోస్ట్, జపాన్, ఒమెర్ రిపబ్లిక్, లెసొతో, లైబీరియా, మడగాస్కర్, మలావి, మాల్టా, న్యూజీలాండ్, నికరాగువా, నైగర్, పెరాగ్వే, ఫిలిప్పైన్స్, సౌదీ అరేబియా, దక్షిణ ఫికా, స్వాజిలాండ్ అమెరికా, ఎగువ వోల్టా, ఉరుగ్వే వెనిజులా.

వోటింగ్‌లో పాల్గొనని దేశాల పేర్లు అర్జంటైనా, బహరెన్, బార్బొడాస్ కొలంబియా, సైప్రస్, ఫిజి గ్రీస్, ఇండొనీషియా, జమైకా, జోర్డాన్ లెబనాన్ లక్సంబర్గు మారిషస్, పనామా, కతర్, స్పెయిన్, థాయిలాండ్

మూడు దేశాలు తైవాన్, మాల్దీవులు, ఓమన్ హాజరుకాలేదు.

తెలంగాణా పాంతంలో లారీల రాకపోకలు బంద్

హైదరాబాదు, అక్టోబర్ 26 (యు.ఎన్.ఐ)

మోటార్ శకటాలపై ప్రభుత్వం పన్నుపన్ను పెంచినందుకు ఆక్షేపణగా తెలంగాణ ప్రాంతంలోని దాదాపు మూడు వేల లారీలను నేడు నడుపలేదు.

హైదరాబాద్‌లో ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటరు తమ లారీలను, రోడ్లపక్కన నిలిపి ఉంచారు. ప్రభుత్వ చర్యకు నిరసనగా ర్యాలీని జరిపారు.

ప్రభుత్వానికి ఆక్షేపణను తెలుపడానికి ఈ రోజు తాము సమ్మెనుజరిపినట్టు మోటార్ శకటాల ఆపరేటర సంఘం కార్యదర్శి సయ్యద్ అస్గర్ హుసేన్ తెలిపారు

నేటి రాత్రి నగరానికి తిరిగి వచ్చిన తర్వాత మోటారు ఆపరేటర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అస్గర్‌హుసేన్ నాయకత్వంలో లారీ యజమానులు లారీలను ఊరేగిస్తూ వెళ్ళి విజ్ఞాపనపత్రం సమర్పించాలని ముఖ్యమంత్రి వారి విజ్ఞప్తులను సానుభూతితో విని సముచిత చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు

సమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం

(1 వ పేజీ తరువాయి)

వోటు చేశాయి.

అఫ్ఘనిస్తాన్, అల్బేనియా, అల్జీరియా ఆస్ట్రియా, బెల్జియం టూ టాన్ బాట్స్వానా, బల్గేరియా, బర్మా, బురూండి, బైలోరష్యా, కామరూన్, కెనడా, శ్రీలంక, చిలీ క్యూబా, చెకొస్లావేకియా డెన్మార్క్ ఈక్వెడార్, ఈజిప్టు, ఈక్వెటోరియల్ ఇథియోపియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, ఘనా, గినీ, గయానా, హంగరీ, ఐస్‌లాండ్, భారతదేశం, ఇరాన్, ఇరాక్, ఐర్లాండ్, ఇజ్రాయిల్,ఇటలీ కెన్యా కువాయిట్,లావోస్ లిబియన్ అరబ్‌రిపబ్లిక్ మలేసియా, మాలి

సంభాషణలు ఫలప్రదం అయినట్లు తదనంతర పత్రికాగోష్ఠిలో బెల్జియం ప్రధాని ఎస్కెన్స్ ప్రకటించారు భారత పాకిస్తాన్ దేశాలమధ్య సంఘర్షణను నివారించాలని ఉభయ ప్రధానులూ అంగీకరించారు

అమెరికా నూతన విధానం, చైనాకు సన్నిహితం అవుతున్నధోరణి, అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం మొదలైన విషయాలు కూడా చర్చకు వచ్చాయి.

స్వీడన్ ప్రధాని ఒలోఫ్ పామేతో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు టెలిఫోన్‌లో మాట్లాడినట్లు, తమ దేశానికి ఆమెను స్వీడన్ ప్రధాని ఆహ్వానించినట్లు తెలుస్తున్నది

బాంగ్లాదేశ్ సమస్యకు ఏ రాజకీయ పరిష్కారమైనా బాంగ్లాదేశ్ ప్రజలకు సమ్మతమైతేనే శాశ్వతం కాగలదని, ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో శ్రీమతి గాంధీ స్పష్టం చేశారు

మారణహోమానికి, హత్యలకూ, మానభంగాలకూ గురైనవారు తూర్పు బెంగాల్ ప్రజలు మీరు అంగీకరించినా, మరెవరు అంగీకరించినా వారికి సమ్మతంకాని రాజకీయ పరిష్కారానికి సుస్థిరత్వం ఉండదని ఆమె స్పష్టం చేశారు.

ఇక్కడి "అంతర్జాతీయ సంబంధాల రాయల్ సంస్థ" ఆధ్వర్యంలో "భారత దేశం: ప్రపంచం" అన్న విషయంపై అనేకమంది మేధావులైన ప్రేక్షకులముందు ప్రసంగిస్తూ శ్రీమతి గాంధీ, భారతదేశంలోని శరణార్థులందరూ తమతమ స్వస్థలాలకు సురక్షితంగా తిరిగిపోవడానికి అనుకూలమైన పరిస్థితులను కలుగజేయడంలో ప్రపంచ రాజ్యాలన్నీ కృషి చేయాలని పేర్కొన్నారు.

భారతదేశం భద్రతకే ముప్పు వాటిల్లినదనీ, పాక్ విమానాలు కాల్పులు సాగిస్తూ యుద్ధానికి కవ్విస్తున్నాయనీ ఆమె వివరించారు. బెల్జియం ఆర్థికమంత్రి సభకు అధ్యక్షత వహించారు.

సమితి నిర్ణయం పట్ల పాశ్చాత్యులు

(1వ పేజీ తరువాయి)

మని అన్నారు

తైవాన్ తొలిగింపుపట్ల జనసంఘం విచారం

భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ భండారీ సమితిలో కమ్యూనిస్టు చైనా ప్రవేశంపట్ల ఒక వైపు హర్షం ప్రకటిస్తూనే తైవాన్‌కు సభ్యత్వం లేకుండా చేయడం అన్యాయమని మరోవైపు విచారం ప్రకటించారు

సమితిలో రెండు చైనాలను కొనసాగించియుంటే సమంజసంగా యుండేదని ఆయన అన్నారు

కమ్యూనిస్టుచైనాకు సభ్యత్వం ఇవ్వడం ఏనాడైనా తప్పదని కాని సమితిలో ఎన్నో చిన్న దేశాలకు స్థానం ఉండగా తైవాన్‌ను ఎందుకు బహిష్కరించారో బోధపడడం లేదని శ్రీ జె బి కృపలాని అన్నారు

"తైవాన్‌ను నట్టేట ముంచారు" అని శ్రీమతి సుచేతా కృపలానీ అన్నారు కనీసం రెండు చైనాల వాదన నయినా భారతదేశం బలపర్చి యుండవలసిందని ఆమెఅన్నారు

చాంగ్ కైషేక్ నీతిపట్ల సానుభూతి

అమెరికా ఇంత అన్యాయం చేస్తుందని తెలిసియుండే చాంగ్ కైషేక్ ముందే మరోదారి చూసుకొనియుండేవాడని స్వతంత్ర పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్.ఎస్ మరియస్వామి అన్నారు

భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వంపై అమెరికా ఒత్తిడి చేసేట్టుగా చాంగ్ కైషేక్ ఆ నాడు తన పలుకుబడినంతా ఉపయోగించారనీ అటువంటి చాంగ్ కైషేక్‌ను భారతదేశం సమర్థించకపోవడం అన్యాయమని ఆయన అన్నారు.

పెకింగ్ నిగ్రహం చూపాలని జయప్రకాశ్ సూచన

తైవాన్ తన సభ్యత్వం కోల్పోడంవల్ల ఏర్పడిన పరిస్థితి మరో ప్రపంచ యుద్ధానికి దారితీయరాదనీ, పెకింగ్ ప్రభుత్వం నిగ్రహంతో వ్యవహరించాలనీ, తైవాన్ ప్రజల అభిప్రాయానికి అనుగుణమైన పద్ధతిలోనే చైనా సమైక్యతను సాధించాలనీ సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ అన్నారు.

బియ్యం వ్యాగన్ల జప్తు సక్రమమని కోర్టుతీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 26

కేరళకు బియ్యం తీసుకుని వెడుతున్న 36 రైల్వేవ్యాగన్లను విజిలెన్స్ అధికారులు జప్తుచేయడం చట్టసమ్మతమేనని తీర్పు చెబుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నేడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె వి యల్ నరసింహం, న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి రైస్‌మిల్లర్లు పెట్టుకున్న రిట్ పిటిషనను తోసిపేశారు

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆ రైస్‌మిల్లర్లు కేరళలోని కొన్ని ప్రదేశాలకు సూపులు రవాణా చేయడానికి ఆ వ్యాగన్లను ఏర్పాటు చేసుకున్నారు అయితే వాటిలో బియ్యం రవాణా చేస్తున్నారని సమాచారం అందగా జూలై 14వ తేదీనాడు విజిలెన్స్ అధికారులుబిర్రగుంటలో రైలును తనిఖీ చేయగా బియ్యం బయటపడినవి అత్యవసర సరుకుల చట్టం క్రింద రవాణా నియమాలను ఉల్లంఘించినందుకు విజిలెన్స్ అధికారులు చర్యలు ప్రారంభించారు దానిపై మిల్లర్లు హైకోర్టులో దరఖాస్తులు వేశారు

మిల్లర్ల వాదాన్ని త్రోసివేస్తూ హైకోర్టు 1964 సంవత్సరపు దక్షిణ రాష్ట్రాల (బియ్యం ఎగుమతి నిబంధనలు) ఉత్తర్వులోని 5 (1) (సి) క్లాజు రాజ్యాంగ సమ్మతమేనని తీర్పు చెప్పారు అక్లాజు ప్రకారం నిబంధనలను ఉలంఘించిన సందర్భంలో కేవలం అనుమానంపై సరుకును జప్తుచేసే అధికారం విజిలెన్స్ అధికారులకు ఇవ్వబడినది

వ్యాపార స్వేచ్ఛపై అక్లాజు విధిస్తున్న నిర్బంధ హేతు బద్ధమైనది గనుక అది రాజ్యాంగంలోని 19 (1) ఆర్టికల్‌కు విరుద్ధం కాదని న్యాయమూర్తులు ప్రకటించారు.

గుంటూరులో హర్తాళ్

గుంటూరు, అక్టోబర్ 26

హోటళ్లలో ధరలు తగ్గించాలని సమ్మె చేస్తున్న విద్యార్థులకు మద్దతుగా గుంటూరులో నేడు పూర్తి హర్తాళ్ జరిగినది

ఇసామియా బజార్ హైస్కూల్ ఉపనం విస్తరణకై విజ్ఞప్తి

హైదరాబాద్ అక్టోబర్ 26

ఇసామియాబజార్‌లోని ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి గత బుధవారంనాడు జిల్లా విద్యాధికారి శ్రీఎ జె. సోమసుందరం ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి లోర్డు, బిల్డింగ్‌లకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ విద్యాధర్‌రావు అధ్యక్షవహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అతిథులకు స్వాగతం చెప్పారు. ఇసామియా బజార్ పాఠశాల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నందుకు ఆయన విద్యాధికారికి కృతజ్ఞతలు సమర్పించారు లోగడ తగులబడిపోయిన భాగంస్థానే కప్పు వేయించి విద్యార్థులకు అదనపు గదుల సౌకర్యానికై కృషి చేయవలసిందిగా ఆయన అధ్యక్షుడు శ్రీ విద్యాధర్‌రావుకు విజ్ఞప్తి చేసారు.

నమ్మె కాలంలోను, ఇతర సమయాలలోను ఇసామియాబజార్ పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణను విద్యాధికారి తమ ప్రసంగంలో అభినందించారు.

విద్యార్థులు వసతికై గదులు విస్తరణకై కృషి చేయడానికి శ్రీ విద్యాధర్‌రావుహామీ ఇచ్చారు.

విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ అనంతయ్య ప్రసంగించారు.

సంఘం కార్యదర్శి శ్రీ యాదగిరి వందన సమర్పణ చేసారు.

ఒరిస్సా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

న్యూఢిల్లీ అక్టోబర్ 26 (పి టి ఐ)

ఒరిస్సా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీని నేడు ఏర్పాటు చేశారు శ్రీ బిజిత్ మోహన్ మహంతి అధ్యక్షుడుగా ఉంటారు. 45 మంది కార్యవర్గ సభ్యులు 78 మంది సాధారణ సభ్యులు ఉంటారు.

క్రీడాభూమి

నెహ్రూ హాకీ పోటీలలో బ్రిటన్, సిలోన్ దేశాలు పాల్గొనే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (యు ఎన్.ఐ)

నవంబర్ 14వ తేదీ నుండి ఇక్కడ జరిగే నెహ్రూ హాకి టోర్నమెంట్స్‌లో పాల్గొనే 8 జట్లలో బ్రిటన్ సిలోన్ దేశాలు కూడా ఉన్నవి

ఈ పోటీలలో పాల్గొన దానికి మలేసియా జట్టు ఉత్సాహాన్ని కనబరుస్తున్నప్పటికీ మలేసియా ప్రధాని నుండి వారికి అనుమతి ఇంకా లభించలేదు

ఫుడ్ కార్పొరేషన్ పశ్చిమ బెంగాల్ జట్ల మధ్య ఫుట్‌బాల్ పోటీ డ్రా

పానాజి, అక్టోబర్ 26 (యు.ఎన్ ఐ)

ఇక్కడ జరుగుతున్న ఇండియా సివిల్ సర్వీసెస్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్‌లో పశ్చిమ బెంగాల్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జట్ల మధ్య ఆట నేడు డ్రా అయింది. అదనపు సమయం ఇచ్చినప్పటికీ ఎవరూ గోల్ చేయలేదు

ఆట రేపు తిరిగి జరుగుతుంది రేపు జరిగే క్వార్టర్ ఫైనల్స్ పోటీ గోవా సైకట రేట్, ఒరిస్సా జట్ల మధ్య జరుగుతుంది

28 నుండి పోస్టల్ టెలిగ్రాఫ్ వాలీబాల్ పోటీల ప్రారంభం

అహమదాబాద్,అక్టోబర్ 26(యుఎన్ఐ)

అఖిలభారత పోస్ట్ టెలిగ్రాఫ్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 28నుండి 31వ తేదీ వరకు ఇక్కడ జరుగుతాయి. పోస్టు టెలిగ్రాఫ్ 16 సర్కిల్స్‌లో 15 సర్కిల్స్ ఇందులో పాల్గొంటున్నాయి.

పెకింగ్‌నుండి కిసింజర్ స్వదేశ ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (యు ఎన్ ఐ)

అమెరికా అధ్యక్షులు రిచర్డ్‌నిక్సన్‌కు విదేశ వ్యవహారాల సలహాదారు డాక్టర్ హెన్రీ కిసింజర్ పెకింగ్‌నుండి స్వదేశానికి బయలుదేరాడని పాకిస్తాన్ రేడియో ప్రకటించినది నిక్సన్ చైనా పర్యటనకై తేదీని నిర్ణయించడానికి కిసింజర్ పెకింగ్ వెళ్లాడు.

నేతాజీ బ్రతికిఉన్నట్టు నమ్ముతున్నారని పెనాంగ్‌లో ఇద్దరి సాక్ష్యం

పెనాంగ్ అక్టోబర్ 26 (రాయిటర్)

నేతాజీ బ్రతికేఉన్నాడని తాము విశ్వసిస్తున్నట్టు భోస్లే కమిషన్ ముందు నేడు ఇద్దరు వ్యక్తులు సాక్ష్యంచెప్పారు

ఒకరు ఇండియన్ నేవనలే ఆర్మీకి రిక్రూటింగ్ ఆఫీసర్‌గా పనిచేసిన శ్రీ ఎం కె ఎం వీళ్లె సాక్ష్యమ

భారత విధానంపై సమితిలో పాకిస్తాన్ ఆరోపణల ఖండన

వాషింగ్టన్, అక్టోబర్ 26 (పి.టి.ఐ)

హిందూమహా సముద్రంలో భారతదేశ సైనికబలాలు అంతర్జాతీయ భద్రతకు లేదా శాంతికి ఎలాంటి ముప్పు లేదన్నదే పాకిస్తాన్ ఆరోపణను ఖండిస్తూ అనిల్ అగర్వాల్ నేతృత్వంలో సమితిలో భారత ప్రతినిధి శ్రీ నరేంద్రసింగ్ నిన్న నిశితంగా ఖండించారు.

అంతర్జాతీయ భద్రత సమస్యపై కమిటీ కొనసాగించిన చర్చలో పాకిస్తాన్ ప్రతినిధి ఆగాషాహి ప్రసంగిస్తూ పైవిధంగా ఆరోపించారు. భారతదేశానికి మైత్రి ఒప్పందం ఇచ్చిన "పాకిస్తానను దెబ్బతీయడానికి ఉద్దేశించిన రాజకీయ ఆయుధమని" ఆగాషాహి ఆరోపణ చేయగా శ్రీ నరేంద్రసింగ్ ఘాటైన చమురుకొని పాకిస్తాన్ ప్రతినిధి అభిప్రాయాన్ని నిరాకరించారు.

అంతర్జాతీయ భద్రతను కాపాడడానికి తూర్పుదేశం తోడ్పడినదా లేదా అనే విషయం గురించి తాజాజనరేషన్ విదేశీయులను కట్టుకథలను ఆధారం చేసుకుని ఆగాషాహి మాట్లాడుతున్నారని శ్రీ నరేంద్రసింగ్ విమర్శించారు.

పాకిస్తాన్ ప్రతినిధి తన ప్రసంగంలో ప్రస్తావించిన వివిధ విషయాలపై యథార్థ పరిస్థితిని వివరించ దానికై తిరిగి ప్రసంగించడానికి తన హక్కును వేల్కొంటూ, పాకిస్తాన్ తూర్పుబెంగాల్‌లోను, భారత దేశం విషయంలోను తీసుకుంటున్న చర్యలు మానవ హక్కులపై సమితి ప్రమాణాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని శ్రీ నరేంద్రసింగ్ వేల్కొన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధి తన ప్రసంగంలో స్వయం నిర్ణయాధికార సమస్యను ప్రస్తావించి, యూ హక్కులకు సంపూర్ణ స్వేచ్ఛ కల్పించడంపై పలితాలు దారుణంగా ఉంటాయనీ, స్వాతంత్రాలే ప్రతివేర్పాటు రాజ్యాల విచ్ఛిత్తికి దారితీసే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు తూర్పుబెంగాల్ సమస్య ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కులకు సంబంధించిన విషయంకాదు. సమితిలో సభ్యత్వం కలిగిన పాకిస్తాన్ ప్రాదేశిక సమగ్రతకు భంగం కలిగించిన విషయమని ఆగాషాహి అన్నారు

సరిహద్దు ప్రాంతంనుండి సైన్యాలను కొంతదూరం మేరకు ఉపసంహరించుకోవడానికి సంసిద్ధత తెలుపుతూ పాక్ అధ్యక్షుడు సమితి ప్రధాన కార్యదర్శికి లేఖ వ్రాసారని ఆయన పేర్కొన్నారు భారత-పాకిస్తాన్ సరిహద్దులలో ఉద్రిక్తత తొలగించడానికై తన పలుకుబడి ఉపయోగించడానికి ఉపాంత్ చేసిన ప్రతిపాదనను కూడా పాకిస్తాన్ ఆమోదించినదని పేర్కొంటూ, సమితి ప్రధాన కార్యదర్శి కార్యాలయ, పాకిస్తాన్‌లు, సందర్శిస్తారనే ఆశాభావాన్ని ఆగాషాహి వెలిబుచ్చారు.

యాహ్యాఖాన్‌తో పాక్ ప్రతినిధి సంప్రతింపులు

న్యూయార్క్: సమితి జనరల్ అసెంబ్లీ ప్రస్తుత సమావేశాలలో పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి నాయకత్వంవహిస్తున్న మహమ్మదలీ నిన్న రావల్పిండిలో ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌తో 100 నిమిషాలసేపు సంప్రతింపులు జరిపారని పాకిస్తాన్ రేడియో ప్రకటించినది

తూర్పుబెంగాల్ పరిస్థితిపై సమితి సభ్యుల అభిప్రాయాలను యాహ్యాఖాన్‌కు తెలియనిశానని మహమ్మదలీ విలేకరులతో చెప్పారు.

తాను న్యూయార్క్‌కు తిరిగి వెళ్ళిన తర్వాత, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంతను కలుసుకొని, ఉపఖండంలో ఉద్రిక్తత తగ్గించడానికై భారత, పాకిస్తాన్‌లు సందర్శించాలని కోరుతానని ఆయన చెప్పారు

హైదరాబాద్ సంస్థానం మాజీ ప్రధాని లాయక్ అలీ స్వర్గాయాన్లో మృతి

న్యూయార్క్, అక్టోబర్ 26 (రాయిటర్)

ఇక్కడి గుండెపోటువల్ల గత శనివారం మరణించిన పూర్వ హైదరాబాద్ సంస్థానం మాజీ ప్రధాని మీర్‌లాయక్ అలీ భౌతికకాయం ఇక్కడి శ్మశాన గృహంలో ఉన్నది. లాయక్ అలీ భౌతిక కాయాన్ని పాకిస్తాన్ రేడియోలోని మక్కాలో సమాధి చేయడానికి పంపించుతారు.

సబ్జెక్టులు:- I ఎస్ట్రోఫిజిక్స్: సోలిడ్ బాడీ ఫిజిక్స్, క్వాంటం ఎలక్ట్రానిక్స్‌తో సహా ఫిజికల్ ఎలక్ట్రానిక్స్; ప్రాబబిలిటీ థీరి మరియు లక్కుల స్టాటిస్టిక్స్; ఫంక్షనల్ ఎనలైజిస్ మరియు ఫంక్షన్స్ థీరి ఉన్నత మలక్యులర్ కాంబినేషన్ల కెమిస్ట్రి బయోలాజికల్ కెమిస్ట్రి, మైక్రోబయాలజీ, జియోఫిజిక్స్, ఇంజనీరింగ్ జియాలజీ, ప్రాబిన్‌గ్రౌండ్ స్టడీ అండ్ సాయిల్‌స్టడీ, మినరల్స్ సర్వేయింగ్, ఎక్స్‌ప్లోరేషన్ జియోఫిజికల్ పద్ధతులు సాయిల్ సైన్సు, లాండ్ రిక్లమేషన్, నీటి పారుదల, పోదనా పద్ధతులు, మివిన్ స్టడీ, మివన్ల భాగాలు, హైడ్రాలిక్ మివన్లు ఎలక్ట్రికల్ నెట్ వర్కు మరియు పద్ధతులు: ఆటోమేటిక్ కంట్రోల్ అండ్ రెగ్యులేషన్ (వివిధ బ్రాంచీలో) రేడియో కమ్యూనికేషన్ ప్రసారం, టెలివిజన్: హైడ్రాలిక్స్ అండ్ ఇంజనీరింగ్ హైడ్రాలిక్స్. సముద్రం, నది పోర్టులు, బిల్డింగ్ ఉత్పత్తుల టెక్నాలజీ అండ్ మెకానైజేషన్ మెటల్ స్టడీ అండ్ మెటల్స్ హీట్ ట్రీట్‌మెంట్, ఉపయోగకరమైన మినరల్స్ కాన్సెంట్రేషన్, ప్లాస్టిక్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, పెట్రోలియం అండ్ గాస్ కెమికల్ టెక్నాలజీ II అండర్ గ్రౌండ్ పనివేయుట మరియు బొగ్గు వగులగొట్టుట, మెటల్. నాన్‌మెటల్ డిపాజిట్స్ III మెడికల్, ఫిజికల్, కల్చర్, మెడికల్ కంట్రోల్ లోఫ్ ఫిజికల్ ఎక్సర్‌సైజెస్, హెమటోలజి, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యుజన్: నర్సరీ, IV రీజనల్ ప్లానింగ్ అండ్ టౌన్‌బిల్డింగ్ V రష్యన్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్

యోగ్యతలు:- (1) మాస్టర్స్ లేదా బ్యాచులర్ డిగ్రీ స్థాయితో సంబంధించిన సబ్జెక్టులలో మాస్టర్స్ డిగ్రీ లేదా సమానమైన యోగ్యతలు II మొదటి తరగతి మైన్ మేనేజర్స్ పోటీ సర్టిఫికెట్‌తో మైనింగ్‌లో కనీసం మొదటి తరగతి బ్యాచులర్ డిగ్రీ లేదా మాస్టర్స్, లేదా బ్యాచులర్స్ స్థాయిలో మొదటి తరగతితో మైనింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ III ఎమ్ డి /ఎమ్ ఎస్ /ఎమ్.ఎస్ సి తో ఎమ్.బి.బి.ఎస్ IV టౌన్ మరియు దేశీయ ప్లానింగ్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమాతో ఆర్కిటెక్చర్‌లో మొదటి తరగతి బ్యాచులర్స్ డిగ్రీ లేదా సమానమైనది: V ఏసబ్జెక్టులోనైనా కనీసం మాస్టర్స్ డిగ్రీ II ఇండియాతో లభించే స్థాయివరకు రష్యన్ లాంగ్వేజ్‌లో వృత్తి.

అనుభవం; III మెడిసిన్ అండ్ నర్సరీ పైనపేర్కొన్న యోగ్యతల తర్వాత అభ్యర్థులు కనీసం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో ప్రాక్టికల్ పనిలో 3 సంవత్సరాల అనుభవం లేదా కనీసం రెండుసంవత్సరాల ఇంటర్నీషిప్ పూర్తిచేయవలెను ఇతర సబ్జెక్టులకు పైనపేర్కొన్న యోగ్యతల తర్వాత కనీసం రెండుసంవత్సరాలు పద్ధతిగా బోధనా రీసర్చ్ లేదా వృత్తిలో ప్రాక్టికల్ అనుభవం.

గ్రూప్ బి: హయ్యర్ స్పెషలైజేషన్

1. అంతర్జాతీయ సంబంధాల హిస్టరీ మరియు విదేశీపాలసీలు యు.ఎస్.ఎస్ ఆర్ హిస్టరీ, పురోభివృద్ధిదేశాల ఎకనమిక్స్; సామాన్యశాస్త్రంపైన ఫిలాసఫికల్ ప్రశ్నలు, జనరల్ సైకాలజీ అంతర్జాతీయ లా బయోజియాగ్రఫీ

మాస్టర్స్ లేదా బ్యాచులర్ డిగ్రీస్థాయిలో మొదటి తరగతితో సంబంధించిన సబ్జెక్టులో మాస్టర్స్‌డిగ్రీ పైనపేర్కొన్న యోగ్యతల తర్వాత బోధన/రీసర్చ్‌లో కనీసం రెండుసంవత్సరాల క్రమమైన అనుభవం లేదా వృత్తితో ప్రాక్టికల్ అనుభవం వుండవలెను.

II క్లినికల్ ఎడ్యుకేషన్; క్లినికల్ ఎడ్యుకేషనలోలో కనీసం రెండవ తరగతి మాస్టర్స్‌డిగ్రీ పైనపేర్కొన్న యోగ్యత తర్వాత గుర్తింపబడిన సంస్థలో ఇన్‌స్ట్రక్టర్‌గా గానీ లేదా కోచ్‌గాగానీ రంగంలో కనీసం క్రమంగా ఒకసంవత్సరం అనుభవం.

గ్రూప్ సి

రష్యన్ అనువాద సాంకేతికాలలో శిక్షణ; (1) డిగ్రీ తరగతిలో ఒకటి లేదా అంతకంటె ఎక్కువ సబ్జెక్టులలో ఇండియన్ లేదా సోవియట్ యూనివర్సిటీనుండి మాస్టర్స్ లేదా బ్యాచిలర్స్ డిగ్రీస్థాయిలో మొదటి తరగతిలో కనీసం మాస్టర్స్‌డిగ్రీ లేదా సమానమైన యోగ్యతలు;

మెకానికల్ ఇంజనీరింగ్; సివిల్ ఇంజనీరింగ్; కెమికల్ ఇంజనీరింగ్; ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్; మెటలర్జి, కెమిస్ట్రి, ఫిజిక్స్, బాటనీ జూలాజి, జియాలజి, జియోఫిజిక్స్; లెక్కలు;మైక్రోబయాలజి, ఎగ్రికల్చర్, మైనింగ్ మెడిసెన్. నర్సరీ ఎలక్ట్రానిక్స్; ఆర్కిటెక్చర్స్; ఎడ్యుకేషన్ పెట్రోలియం; అండ్ గ్యాస్ ఇంజనీరింగ్

II మొదటి తరగతితో రష్యన్ లాంగ్వేజీలో ఇండియన్ యూనివర్సిటీ నుండి డిగ్రీ పొందిన అభ్యర్థులకు: (ఈ యోగ్యత యు ఎస్ ఎస్ ఆర్‌లోని ఏ యూనివర్సిటీ నుండి అయిన పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ పొందినట్టి అభ్యర్థుల విషయంలోను మరియు రష్యన్ లాంగ్వేజిలో అనుభవం పొందినట్టి వారికి సడలింపుగలదు) మరియు III అభ్యర్థులు డిగ్రీకోర్సులో ఇంగ్లీషు లేదా భారతీయ భాషలలో ఏదైన ఒక భాష చదివి వున్న మరియు రష్యన్ నుండి పైనపేర్కొన్న భాషలతో ఏ భాషలోనికైన అనువాదం చేయగల సామర్థ్యం కూడావుండవలెను రష్యన్ నుండి ఇంగ్లీషు లేదా భారతీయ భాషల్లో ఏ భాషలోనికైనా అనువాదం చేయగల అనుభవం వున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును.

గడువు: (1) పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్/రీసర్చ్‌కు: నాలుగు సంవత్సరాల వరకు 2. హయ్యర్ స్పెషలైజేషన్‌కు రెండు సంవత్సరాల వరకు 3. రష్యన్ అనువాద సాంకేతికములకు మూడు ఒక సంవత్సరం:

విలువ: (1) పోస్టుగ్రాడ్యుయేట్లకు నెలకు రూబిల్స్ 100.00 మెయింటనెన్సు ఎలవెన్సు (మూడు రు: 888/-) II హయ్యర్ స్పెషలైజేషన్‌కు: మరియు రష్యన్ అనువాద సాంకేతికములో శిక్షణకు:-నెలకు రూబిల్స్ 150-00 వరకు మెయింటనెన్సు అలవెన్సు (మూడు: 1,250/-) III అవసరమైనచో 6-12 నెలల కాలం ప్రెపరేటరీ రష్యన్ లాంగ్వేజ్ కోర్సులో నెలకు రూబిల్స్ 80.00 (మూడు: రు: 666/-) ఎన్నికైన అభ్యర్థులు స్టయిపండ్ పొందవచ్చును IV అవసరమయ్యే యుడల సోవియట్ అధికారులు ప్రతి స్కాలర్‌కు వెత్తని దుస్తులు ఏర్పాటు చేస్తారు V కోర్సు పూర్తయినతర్వాత రష్యా నుండిఇండియాకు టూరిస్టుఫారిడు/రెండవ తరగతి ప్యాసేజి యివ్వబడును.

వయస్సు: 1-9-1972 వరకు గ్రూప్ "ఏ" మరియు "బి"లకు 35సంవత్సరాల కన్నా మించి, గ్రూప్ "సి" 40 సంవత్సరాలకన్నా వుండకూడదు.

పాలక్షణ్ణు చరవరాచేసే అర్హతలేదీ: 10-12-1971 దరఖాస్తులు తీసుకొనుటకు 15-12-1971

సమాచార సర్క్యులర్, నిర్దిష్టపారం, ఇతర వివరాలకు (28 సెమీ × 10 సెమీ) స్టాంపులు లేనిపక్షాన ఇతరవారి: కవరుపైన వరుసగా పేర్కొంటూ, విద్య, సాంఘిక సంస్కృతి సుశిక్షితత్వాల భారత ప్రతినిధి: సెక్షన్ ఇ.ఎస్. 1, శాస్త్రి భవన్, న్యూఢిల్లీ-11 వ్రాయవలెను

Advt-71/332

సుప్రసిద్ధ సంగీతకారుడు మంగళంపల్లి బాలమురళీ కృష్ణకు నగరంలో "సింహతలాట" సన్మానం జరిగినప్పుడు సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు సన్మాన సంఘం తరపున రత్నఖచిత కంకణాన్ని ఆయన చేతికి అలంకరిస్తున్న దృశ్యం.

సమితిలో చైనాప్రాతినిధ్య సమస్య పూర్వాపరాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 26 (యు ఎన్.ఐ) ఐక్యరాజ్యసమితిలో తైవాన్ సభ్యత్వాన్ని తొలగించి, పెకింగ్ ప్రభుత్వానికి స్థానం కల్పించడంతో, చైనా ప్రాతినిధ్య సమస్యపై 22 సంవత్సరాలుగా సాగుతున్న "పోరాటం" సమాప్తమైనది ఈ సమస్య ఉత్పన్నమైన తొలిదశలో భారత దేశం ప్రముఖ పాత్ర నిర్వహించినది

ప్రపంచ సంస్థలో పెకింగ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం కల్పించాలన్న సమస్య ప్రప్రథమంగా 1950 జనవరిలో ప్రస్తావనకు వచ్చినది. 1949 అక్టోబర్ ఒకటవ తేదీన చైనా రిపబ్లిక్ అవతరించిన నాలుగు మాసాలలోగానే నమితిలో యీ సమస్య ప్రస్తావనకు వచ్చినది అనాటి నుండి 1964 లో తప్ప ప్రతి సంవత్సరం జనరల్ అసెంబ్లీలో యీసమస్య ప్రస్తావనకు వచ్చినది

పెకింగ్ ప్రభుత్వానికి సమితిలో ప్రాతినిధ్యానికై భారతదేశం అనేక పర్యాయాలు తీర్మానాలు ప్రవేశపెట్టినది.

ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు చైనా తొలిదశలో మద్దతు ప్రకటించినది కాని, తైవాన్ బహిష్కరణవంటి కొన్ని షరతులను కొంత కాలం తర్వాత విధించినది ఆ మీద ట సమితి నిర్వహణ సరిగా లేదని విమర్శించడం ప్రారంభించి, సమితి పునర్వ్యవస్థీకరణ జరగాలని పెకింగ్ కోరినది

పోటీ ఐక్యరాజ్యసమితిని ఏర్పాటు చేస్తామని కూడా ఒక దశలో చైనా ప్రకటించినది జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా గౌరవార్థం పెకింగ్‌లో చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రసంగిస్తూ, విప్లవాత్మకమైన నూతన ఐక్యరాజ్యసమితి స్థాపనావశ్యకతలు లేకపోలేదని అన్నారు.

ప్రపంచదేశాలన్నిటిలో జనాభాలో ప్రథమస్థానం వహిస్తున్న చైనాప్రభుత్వాన్ని బలవరచినవారు, సమితికి అంతర్జాతీయ స్వరూపం పూర్తిగా చేకూరడానికై పెకింగ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం కల్పించాలని వాదించారు

సమితి సభ్యత్వానికై చైనా గత మూడు నాలుగు సంవత్సరాలుగా తిరిగి అనక్తి చూపడం ప్రారంభించినది. 1964 లో అణ్వస్త్రరాజ్యాల జాబితాలోచేరిన చైనాకు సమితిలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరే దేశాల సంఖ్యారానురాను ఎక్కువైనది.

ఇటీవలి కాలంలో చైనాతో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకున్న దేశాలలో కెనడా, ఇటలీ, ఆస్ట్రియా, టర్కీ ఉన్నాయి.

పెకింగ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం ప్రతిపాదనకై తొలిసారిగా గత సంవత్సరం మెజారిటీపోటు లభించినది. కాని జనరల్ అసెంబ్లీ నిర్ణయానుసారం మూడింట రెండువంతుల మెజారిటీ రాలేదు పెకింగ్ ప్రభుత్వానికి స్థానం కల్పించాలన్న తీర్మానానికి అనుకూలంగా 51వోట్లు, వ్యతిరేకంగా 49వోట్లు వచ్చాయి 25 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

1951-60 సంవత్సరాల మధ్య చైనా ప్రాతినిధ్యం సమస్య మూడు రూపాలలో ప్రస్తావనకు వచ్చినది. (1) పెకింగ్ ప్రభుత్వానికి సమితిలో ప్రాతినిధ్యం కల్పించడం, (2) తైవాన్ స్థానాన్ని కొనసాగిస్తూ పెకింగ్‌కు స్థానం యివ్వడం (3) తైవాన్ స్థానే పెకింగ్ ప్రభుత్వాన్ని చైనా ప్రతినిధిగా గుర్తించి ప్రాతినిధ్యం కల్పించడం

తైవాన్ బహిష్కరణకు లేదా పెకింగ్ ప్రభుత్వానికి స్థానం కల్పించడమనే ప్రతిపాదనల పరిశీలనను వాయిదా వేయాలన్న అమెరికా తీర్మానాలను జనరల్ అసెంబ్లీ ఆమోదిస్తూ వచ్చింది.

పెకింగ్ ప్రభుత్వానికి స్థానం యివ్వాలని 1961, 1962 లో తీవ్రంగా వాదించిన సోవియట్ యూనియన్ 1963లో చైనా సోవియట్ వివాదాల ఫలితంగా మఖావ వైఖరి అవలంబించడంతో, అల్బేనియా చైనా ప్రాతినిధ్యం సమస్యను చేపట్టింది

మరిరెండు సంవత్సరాల తర్వాత పెకింగ్‌కు మద్దతు పెరగడం, తైవాన్ అనుకూలవాదుల సంఖ్య తగ్గడంతో వోటింగ్‌లో తటస్థంగా ఉండే దేశాల సంఖ్య చాలా తగ్గిపోయినది

చైనాలో సాంస్కృతికవిప్లవం ప్రారంభమైన తర్వాత పెకింగ్ ఆఫ్రికాదేశాల వైఖరిలో మార్పు వచ్చినది

1966 సంవత్సరంలోజరిగిన వోటింగ్‌లో పెకింగ్‌కు మద్దతు ప్రకటించిన దేశాల సంఖ్య 44కు తగ్గినది. నాలుగేళ్ళతర్వాత 1970లో ఆసంఖ్య 51కి పెరిగింది.

నగరంలో 343 విదేశీ చేతిగడియారాల పటివేత

హైదరాబాద్, అక్టోబర్ 26 (పి.టి ఐ)

నగరంలోని ఒకరవాణా కంపెనీనుండి 45వేల రూపాయల విలువచేసే 343విదేశీ తయారీ చేతిగడియారాలను నిన్న కస్టమ్స్ ఎక్సయిజుశాఖ అధికారులు పట్టుకున్నారు. ఈసందర్భంగాఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయడం జరుగలేదు

మదునూరు తాలూకాలో ప్రత్యేక కుటుంబ నియంత్రణ కార్యక్రమం

మదునూరు, అక్టోబర్ 26

నిజామాబాదుజిల్లా మదునూరు తాలూకా కేంద్రంలో ఇటీవల ప్రత్యేక కుటుంబ నియంత్రణ కార్యక్రమాలువిజయవంతంగా నిర్వహించారు

తాలూకా పరిమితిలో శిశిశస్త్ర చికిత్సలు మాత్రమే లక్ష్యంకాగా మదునూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రామనాథ తమ్మెవార్, డాక్టర్ కె లక్ష్మీనారాయణ ప్రభృతుల సహకారంవల్ల 108 వాసెక్టమీ శస్త్రచికిత్సలు నిర్వహించారు.

అధ్యక్ష పదవికి జాన్సన్ పోటీ చేయని కారణాలు

న్యూయార్క్, అక్టోబర్ 26 (ఎ పి)

1968లో అమెరికా అధ్యక్ష పదవికి తిరిగి పోటీ చేయక పోవడానికి మాజీ అధ్యక్షులు లిండన్ జాన్సన్ ఐదు కారణాలు చెప్పారు

న్యూహాంప్ షైర్‌లోజరిగిన పార్టీ ప్రాథమిక ఎన్నిక సమావేశంలో జాన్సన్‌కు పెద్ద మెజారిటీ రాలేదు మిన్నెసోటా సెనేటర్ యూజీన్ మెకార్తేకు అతి స్వల్ప మెజారిటీతో ఓడించిన విషయాన్ని ఆయన ప్రస్తావించలేదు ఇది జరిగిన అనేక వారాలకు జాన్సన్ తన నిర్ణయాన్ని ప్రకటించారు

జాన్సన్ జ్ఞాపకాలతొమ్మిదవ భాగాన్ని ప్రచురిస్తూ న్యూయార్క్ టైమ్స్ పత్రిక యీ అంశాలను పేర్కొన్నది జాన్సన్ తన నిర్ణయానికి కారణాలను ఇలా పేర్కొన్నారు

తన ఆరోగ్యం 1968 నాటి పరిస్థితిని పట్టి మూస్తేమరినాలుగేళ్ళపాటు జీవిస్తానని అనుకోలేదన్నారు

ద్రవ్యోల్బణ పరిస్థితిని అదుపులో పెట్టడానికి గాను పన్నులు పెంచడం అవసరమని తాను భావించానని, తాను అధ్యక్ష పదవికి అభ్యర్థిగా ఉంటే, యీ ప్రతిపాదనకు కాంగ్రెస్ ఆమోదం లభించే అవకాశాలు కానరాలేదని జాన్సన్ వివరించారు

అమెరికా పట్టణాలలో తిరిగి కొట్లాటలు అల్లర్లు చెలరేగే అవకాశాలు

—వియత్నామ్‌లో శాంతి సాధనకు అప్పట్లో నేను చేసిన ప్రతిపాదనల వెనక రాజకీయాలు ఏమీ లేవని స్పష్టం చేయాలను కున్నాను

—నా భార్య నన్ను పోటీ చేయవద్దన్నది అని జాన్సన్ చెప్పారు

ఆకాశవాణి — గురువారం 28-10-71

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 గాననుధ 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 సంస్కృత పాఠం 7-45 లలిత సంగీతం: వి ఆనందమోహన్ 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 క్లారినెట్ 9.00వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 నేతి శ్రీరామశర్మ: వయోలిన్ 1-19 వాతావరణ సూచన 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 చిత్రసీమ 2-30 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 చందా హుస్సేన్: సారంగి 5-55 ప్రసార-విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పాఠశాల వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-30 బాలవిహార్ 7-00 అనగ అనగ: కథానికి (పిల్లలకు) 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇల్లూ వాకిలీ 7-30 మీరు కోరినపాటలు 8-00 ఆరోజు మొదటిరోజు- పాటకచేరి: ప్రసంగం 8-15 లలిత సంగీతం: పద్మప్రియ 8-30 సుఖంసంసారం: నంచికా కార్యక్రమం 8-45 జానపద గేయాలు 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రము) 9-00 ఆంగ్లములో వార్తలు 9 15 తాళవాద్య కచేరి 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము 10-30 వాతావరణ సూచన, అనగఅనగ ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz-

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6.40 ఈశ్వరఅల్లా తేరేనాం 7-00 హిందీలో వార్తలు 7.02 విరామ సంగీతం 7-05 విద్యార్థులకు (ఉర్దూ) 7-30 నేటి కార్యక్రమము 7-35 సుగం సంగీత్ 7 50 ప్రసంగం (ఉర్దూ) 8-20 ఫిల్మిగానే 8-40 ఉర్దూలో వార్తలు 9-00 దీ పాలీనాగ్. ఖయాల్ 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 2-00 చందా హుస్సేన్: సారంగి 2-10 హిందీలో వార్తలు 2-20 ఫిల్మిగానే 2-30 ఉచ్చతర ప్రాథమికపాఠశాలలకు (ఉర్దూ) 2-50 సుగం సంగీత్ 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5.30 కర్ణాటక సంగీతం 5-45 చిత్రసీమ 6-05 హిందీలో వార్తలు 6-40 ఫిల్మిగానే 7-00 హిందీలో వార్తలు 7 02 నేటి కార్యక్రమాలు 7-05 హిందూస్థానీ సంగీతం 7-20 భారత దర్శిని: తెలుగులో కదంబ కార్యక్రమం 7-50 ఈవారం విశేషాలు; వైశోభాధాజి 8-00 హిందీలో వార్తలు 8-02 విరామసంగీతం 8-05 ప్రసంగం (హిందీ) 8-15 రేడియో వార్తా ప్రసారం 8-25 చందా హుస్సేన్: సారంగి 8-45 హిందీలో వార్తలు 9-00 ఫిల్మిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 అనగఅనగ ప్రసార సమాప్తి.

ఐదు జిల్లాలలో కరువు నివారణ పనులకు 453 లక్షల కేటాయింపు

హైదరాబాద్, అక్టోబర్ 26 (యు ఎన్ ఐ)

రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా ఐదు జిల్లాలలోను కొన్ని తాలూకాలలోను గ్రామీణ అభివృద్ధి పనులను విస్తృతంగా అమలు పరచడానికి రాష్ట్ర స్థాయి కరువు పథకాల అమలు కమిటీ నిర్ణయించినది

గ్రామస్థాయిలో వివిధ పనులు కల్పించడానికై ఎంపికచేసిన జిల్లాలు, మహబూబ్ నగర్, కర్నూలు, అనంతపూర్ కడప, ఖమ్మం జిల్లాలోని మర్కాపూర్ గిద్దలూర్ తాలూకాలు

వర్తమాన సంవత్సరం గ్రామీణ పనులకై నాలుగుకోట్ల 53 లక్షలను ప్రత్యేకించినట్టు గ్రామీణ పనుల డైరెక్టర్ తెలియచేశారు ఇందులో 2 కోట్ల 60 లక్షలు గత సంవత్సరం ప్రారంభించి అసంపూర్తిగా వదలిన పనులను పూర్తి చేయడానికి ప్రత్యేకించారని ఈ సంవత్సరం కొత్తగా ప్రారంభించే పనులకు ఒకకోటి 92 లక్షలు ఖర్చు చేస్తారని ఆయన తెలిపారు గత నెలలో గ్రామీణ పనులకై 2 కోట్ల 74 లక్షలను విడుదల చేశారని మిగతా ఒక కోటి 79 లక్షలను త్వరలో విడుదల చేస్తారని ఆయన వెల్లడిచేశారు

ఖర్చుచేయ నిర్ణయించిన 4 కోట్ల 53 లక్షలను ఈ విధంగా కేటాయించారు చిన్ననీటివనరులు (పిడబ్ల్యుడి) 122 లక్షల 30 వేలు చిన్ననీటివనరులు పంచాయతీరాజ్ 47 లక్షల 56 వేలు రోడ్లు రహదారులు (భవనాలశాఖ) 62 లక్షల ఆరువేలు రోడ్లు పంచాయతీరాజ్ 96లక్షల 91 వేలు భూసార పరిరక్షణ 58 లక్షల 56 వేలు, అడవుల పెంపకం 24 లక్షల 45 వేలు గ్రామీణ నీటిసరఫరా 10 లక్షల 48 వేలు

పిడబ్ల్యు డి. శాఖవారు 95 చిన్ననీటి వనరుల పథకాలను చేపట్టారని వీనిలో కొత్తవి. మరమ్మతు చేయవలసిన పాతవి ఉన్నాయని శ్రీనివాసన్ తెలిపారు ఇవికాక పంచాయతీరాజ్ శాఖ 313 చిన్ననీటివనరుల పథకాలను చేపట్టినదని రోడ్లుభవనాల శాఖ 12 పెద్ద రోడ్ల నిర్మాణాన్ని పంచాయతీరాజ్ శాఖ 313 రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినదని అడవుల పెంపకానికి సంబంధించిన 53 పథకాలు చేపట్టారని కర్నూలు జిల్లా ఆలూరు తాలూకాలో 60 లక్షలతో మంచినీటి పనులను చేపట్టడంవల్ల సీమవల్ల 42 గ్రామాలు లాభపడుతాయనీ గ్రామీణ పనుల డైరెక్టర్ అభిప్రాయపడ్డారు

పర్శి గావంలో సబ్‌పోస్టాఫీసుకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, అక్టోబర్ 26

పర్శిగ్రామంలో ఎడపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ రేణుకాదాస్‌రావు ఇటీవల సబ్‌పోస్టాఫీసుకు ప్రారంభోత్సవం జరిపారు నిజామాబాద్ జిల్లాలో ఇది 49వ సబ్‌పోస్టాఫీసు అనంతర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ రేణుకాదాస్‌రావు ప్రసంగిస్తూఅధికసంఖ్యలో ప్రజలుముందుకు వచ్చి పోస్టాఫీసులో సేవింగ్స్‌బ్యాంక్ అకౌంట్లు ప్రారంభించాలనీ, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొనుగోలు చేయాలనీ కోరారు

శ్రీమతి గడ్డ వెంకటసుబ్బమ్మ, శ్రీ హఫీజ్ అబ్దుల్‌కరీమ్ ఒక్కొక్కరు 116 రూపాయల మొత్తంతో సేవింగ్స్ అకౌంట్లు ప్రారంభించారు రైతు శ్రీ ఎస్ సుబ్బారావులోపాటు అనేకమంది గ్రామస్తులు ఖాతాలు ప్రారంభించారు

సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి శ్రీ కెబి శాసి అధ్యక్షతవహించారు పర్శి గ్రామంలో సబ్‌పోస్టాఫీస్ ప్రారంభానికి ఆయన అభినందించారు

పోస్టాఫీసుల సూపరింటెండెంట్ శ్రీ టి ఎస్ శాస్త్రి, ఇన్‌స్పెక్టర్ శ్రీ ప్రసాదరావు ఎడపల్లిబ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ డి ఆర్ గోపాల్‌స్వామి, కుమ్మనవల్లి సర్పంచ్ శ్రీ రఘుపతిరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు

అంతకుముందు పర్శి సర్పంచ్ శ్రీ జి వెంకటేశ్వరరావు అతిథులకు స్వాగతం చెప్పారు

శ్రీ ఎన్. రామాంజనేయులు వందన సమర్పణ చేసారు.

సరూర్‌నగర్‌లో శ్రీవేద గ్రంథాలయం

హైదరాబాద్, అక్టోబర్ 26

సరూర్‌నగర్‌లో శ్రీవేద సాంఘిక సాంస్కృతిక సంఘం పక్షాన దీపావళి నాడు శ్రీవేద గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమములో గ్రామసర్పంచ్ ఉపసర్పంచ్ గ్రామపెద్దలు పాల్గొన్నారు. గ్రంథాలయం కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ జె. యాదగిరి, ఉపాధ్యక్షుడు. శ్రీ ఆర్. ఈశ్వర్, కార్యదర్శి శ్రీ జె. వినోద్‌కుమార్ సహాయ కార్యదర్శి, శ్రీ జి నరసింహారెడ్డి, కోశాధికారి: శ్రీ టి ప్రదీప్‌కుమార్, గ్రంథాలయాధికారి శ్రీ కె. మహేందర్.

డి గోదావరీ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్)

వేలం ప్రకటన

ఆదిలాబాద్‌లో లభించుచున్న కిరణ్ కిరాణాలోని అమ్మకానికి మూడు జీపులు ఫోర్డ్ ఇండియా కంపెనీలో (ఫోర్డ్ ఇండియా) DELHI తేదీన విశాఖపట్నం లో గోదావరీ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ వారి ఆధ్వర్యంలో వేలం వేయబడును కావున మీరు సమయమున తెల్పబడినది అధికారులవారు ఇతర వివరాలకు మీరు వ్రాయండి

ఏ చంద్రమౌళి,
ఐ ఏ ఎస్
మేనేజింగ్ డైరెక్టర్.

150 సంవత్సరాలు

మీ దాంపత్య జీవితం ఆనందదాయకంగా వున్నదా? లేక పెళ్ళైతే బలా అనుభవం గలదా? మర్క్ స్పెషలిస్టును సంప్రతించి బలహీనతకు, నరాల బలహీనతకు నిక్కచ్చియైన చికిత్స చేయబడును.

150 సంవత్సరాలనుంచి వైద్యవనేది వారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు. అయినను మీరు సంప్రతించి కొత్త జీవితమును కొత్తశక్తిని, బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు. చికిత్స గోప్యముగాఉంచబడును మందులు యంత్రాలతో చికిత్సచేయబడును. వెంటనే గుణమిచ్చును సంప్రతించు వేళలు: ఉదయము 9-00 నుంచి 1-00 వరకు. సాయం 5-00 నుంచి 8-00 వరకు. ఫోన్ నెంబర్: 35401

మోడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ టాకీస్ వద్ద వసుధ్లోరు నారాయణగూడ బస్తా, హైదరాబాద్

తెలుపు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జ, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడేవచో అవి తప్పక నయమగును

స్టాకిస్టులు: మహబూబ్ హష్రిమెట్, హైదరాబాద్

40,00,00,000

నలభై కోట్ల పనామా సిగరెట్లు రష్యాకు ఎగుమతి అయినాయి

బాలాజీ-ముషీరాబాద్
నేడు, రేపు
ఉదయం 11-00 గం
కలిసొచ్చిన అదృష్టం
తా: ఎన్. టి. రామారావు కాంచన, రాజబాబు, సంధ్యారాణి, సత్యనారాయణ

సుదర్శన్
ఎయిర్ కూల్డ్-హైదరాబాద్
నేడు, రేపు
ఉదయం: 11-30 గం
"వీరపింకిణం"
తా: ఎన్. టి. రామారావు జగ్గయ్య, జఘున, కృష్ణకుమారి
స్త్రీలకు ప్రత్యేక తరగతి 60 పై
29-10-71నుండి బాలనాగమ్మ

16 వ సంయుక్త వారం
కోస్లా ఎంటర్ ప్రైజెస్
సరాగాలే మేరాదేశ్
(ఈస్ట్‌మన్‌కలర్)
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
ఆషాపారేఖ్, ధర్మేంద్ర లక్ష్మీఛాయ,
విజయా ఏ-ఎయిర్‌కండిషన్డ్
రోజూ 3-00, 6-15, 9-30.
షిండె ఎంటర్ ప్రైజెస్

నేడే చూడండి
కులీసి ఫిలిమ్స్
తులసి విజయ్
(ఈస్టుమన్ కలర్)
వాణిసింగ, జయశ్రీ, గాత్కరి రణధ్వా
గీతాంజలి, అజాజ్
రోజూ: 3-00, 6-15, 9-30
దిల్షాద్ ప్రకాష్ కృష్ణ

7 వ సంయుక్త వారం
మాదన్ ప్రకాష్ సమర్పణ
ప్రీతి కిడోరి
(ఈస్టుమన్‌కలర్)
దర్శకత్వం: సంగీతం
షకీల్‌కుమార్ కళ్యాణ్‌జీఆనంద్‌జీ
తనూజ, ఆజీజ్‌నవాజ్ ఇందు
అజిత్ మోహన్‌కోటి
రోజూ మాట్లు: 3-30, 6-30 9-30
జమరుద్-హైదరాబాద్
కల్పన-కరీంనగర్
సంగం-వీరర్

PLAZA
నేడే చూడండి
"గొప్ప సాహసోపేతమైన చిత్రం"
ఈ చిత్రం మొదటినుండి చూడవలయును
పారమౌంట్ పిక్చర్స్
స్టువర్ట్ వైట్‌మాన్-ఎల్ కెసోపర్ నటించిన
ది ఇన్‌విన్‌సిబుల్ సిక్స్
(కలర్)
రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

సుధ
నేడు, రేపు
రోజూ ఉ 11-30 ఆట
తిరుపతమ్మకథ
ఎన్ టి. రామారావు కృష్ణకుమారి, గుమ్మడి, నూర్జహాంతం

అప్సరా-లాల్‌దర్వాజ
నేడు, రేపు
ఉదయం 11-30గంటకు
ఆత్మ గౌరవం
తా: ఎ నాగేశ్వరరావు, కాంచన, రాజశ్రీ
నిర్మాత
డి. మధుసూదనరావు, బి. ఎ.
దర్శకత్వం: కె. విశ్వనాథ్

విజయ వంటమెన 5వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు : 2-30, 6-00, 9 30.
ఈ చిత్రములో కొన్నిదృశ్యములు రంగులలో చిత్రీకరించబడినవి.



శాంతి
హైదరాబాద్
రాజేశ్వర్
నికిందరాబాద్
రాజరాజేశ్వరి-వరంగల్ ప్రభాత్-నిజామాబాద్ శ్రీనివాస్-ఖమ్మం
— శ్రీ పద్మా పిక్చర్స్ రిలీజ్

Printed by K. R. Patabhiram B.A for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher K. R. Nandagopal, L.M.E.E. Editor Gora Sastry.

ఎక్కువ మందికి స్థానంకల్పించేందుకే అడ్‌హాక్ పి.సి.సి.లు

అధిష్ఠాన వర్గ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (యు ఎన్.ఐ)

పి సి సి లలో అధిక సంఖ్యాకులకు సభ్యత్వం ఉండేటట్లు వీలుగా కొన్ని రాష్ట్రాలలో అడహాక్ పి సి సి లను ఏర్పాటు చేస్తున్నట్టు అధిష్ఠాన వర్గం ప్రతినిధి ఒకరు తెలియ జేసారు

పార్టీలో పెత్తందారీ విధానం ఉండరాదని ఆయన అన్నారు

పార్టీలోని మరింత మంది సభ్యులకు పార్టీ కార్యవర్గంలో స్థానం కల్పించాలనే ఉద్దేశంతోనే బిహార్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఆంధ్రప్రదేశ్‌లలో వారు అడహాక్ పి సి సి నియమించారని ఢిల్లీ ఒరిస్సా పశ్చిమ బెంగాల్‌లలోని పి సి సి లలో కొత్తవారికి సభ్యత్వం కల్పించడానికి కమిటీలను పునర్నిర్మించారు

పి సి సి లలోఏ ఒక్క వర్గానికో అధిక ప్రాధాన్యత ఉండరాదనీ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు వీటిలో ప్రాతినిధ్యంఉండాలని శ్రీమతి గాంధీ భావిస్తున్నారని ఆయన అన్నారు

అడహాక్ పి సి సి లలో ప్రత్యర్థివర్గాలకు సరియైన ప్రాతినిధ్యం ఇస్తారు అంతేకాక ఏ వర్గానికిచెందని వారికికూడా ఈ కమిటీలో ప్రాతినిధ్యంఉంటుందని ఆయన అన్నారు

పి సి సి ల పునర్నిర్మాణం జరిగిన రాష్ట్రాలలో పార్టీ పటిష్ఠంగా ఉన్నట్లు అధిష్ఠాన వర్గం భావిస్తున్నదని ఆయన అన్నారు

మైసూర్ పి సి సి లో శ్రీ దేవరాజ్ ఉర్సు శ్రీ హెచ్. సిద్దవీరప్ప శ్రీ కె హనుమంతయ్య అనుచరులకు కొంతమంది కొత్తవారికి స్థానం కల్పించారనీ, గుజరాత్‌లోకూడా ఈవిధానాన్నే అవలంబించి శ్రీ అదాని, కాంతిలాల్ మియా శ్రీ ఛిమన్ భాయిపటేల్ వర్గాలకు పి సి సి లో ప్రాతినిధ్యం ఇస్తారు

బిహార్‌లో పునర్నిర్మించిన పి సి సి లో శ్రీరామ్‌లఖన్‌సింగ్ యాదవ్ బలం తగ్గిచి శ్రీయుతులు జగజీవన్‌రామ్ ఎన్ ఎస్ మిశ్రా అనుయాయులకు స్థానం కల్పించారు

రాజస్థాన్‌లోకూడా మాజీ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా శ్రీ నాథురామ్‌మిర్దా సహచరులకు ఇంతాఇతరులకు స్థానం కలిపించడంద్వారా వర్గానికి అధికబలంలేదనీ, మధ్యప్రదేశ్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి నాయకత్వానికి దెబ్బలేకుండా మాజీముఖ్యమంత్రి శ్రీ డి పి. మిశ్రా వర్గానికి అడహాక్ కమిటీలో అధిక ప్రాధాన్యతనిస్తూ కమిటీ నిర్మాణంచేయడానికి కొంత సమయం పట్టింది.

ఢిల్లీ అడహాక్ పి సి సి కి శ్రీ ఆర్ రాధారమన్ తిరిగి అధ్యక్షులయ్యారు.

ఒరిస్సాలో అధిష్ఠాన వర్గం నిర్ణయానికి వ్యతిరేకంగా కొంత మంది సభ్యులు కోరారని శ్రీ బి నాయక్ ఆచార్య అనుయాయులకు ఎక్కువ ప్రాతినిధ్యం కల్గిస్తూ కమిటీలో అధికస్థాయి ఏ వర్గానికి లేకుండా చేస్తారని ఈప్రతినిధి అన్నారు

ఆంధ్రప్రదేశ్ అడహాక్ కమిటీలో శ్రీయుతులు సంజీవయ్య బ్రహ్మానందరెడ్డి కాంగ్రెస్‌లో చేరిన ప్రతిపక్ష కాంగ్రెస్ వర్గానికి, డాక్టర్ చెన్నారెడ్డి వర్గాలకు సరియైన ప్రాతినిధ్యం ఇస్తారని ప్రధాని న్యూదేశానికి తిరిగి వచ్చిన తర్వాత పి సి సి నిర్మాణం జరుగుతుందని తెలుస్తున్నది

అనంతపురం జిల్లాలో గొర్రెల దొంగతనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ అక్టోబర్ 26

అనంతపురం జిల్లాలోని చిత్రవారిపల్లి గ్రామంలో 25 మంది సాయుధులైన వ్యక్తులు గాలిలో రెండుసార్లు తుపాకి కాల్పులు జరిపి గొర్రెల కాపరులను బెదరించి 59 గొర్రెలను తోలుకొనిపోయారని ఇక్కడికి అందిన అధికార వార్తలు తెలియజేశాయి

దొంగిలించిన గొర్రెల ఖరీదు 5 వేల రూపాయలు ఉండవచ్చుననీ, పోలీసులు వాటిని దొంగిలించిన దుండుగులనై గాలిస్తున్నారనీ కూడా ఆ వార్తలు తెలియజేశాయి

కె. డి. మాలవీయ మాస్కో సందర్శన

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (పి టి ఐ)

నిరాయుధీకరణకై ప్రపంచ శాంతి సంఘం ఏర్పాటుచేసిన ఉపసంఘం సమావేశానికి అధ్యక్షత వహించేనిమిత్తమై పార్లమెంటు సభ్యుడు శ్రీ కె డి మాలవీయ ఈనెల 26న మాస్కో వెడతారు

అక్కడి ఆయన ఆఫ్రికా, ఆసియా సమైక్యతా సంఘం సమావేశంలో కూడా పాల్గొంటారు

శ్రీ మాలవీయతోపాటు భారతీయ శాంతి సంఘం సభ్యులు పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు అమృత్ సహతా, కలీముల్లాలు కూడా నిరాయుధీకరణ ఉపసంఘ సమావేశానికి హాజరౌతారు

ఈనెల 27 నుండి పోస్టల్ పంపిణీపై అంతర్జాతీయ గోష్ఠి

హైదరాబాద్ అక్టోబర్ 26 (పి టి ఐ,)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం భారత వ్యవసాయ పరిశోధన మండలి వ్యవసాయ పరిశోధన సంస్థ, రాక్ ఫెల్లర్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యాన ఈనెల 27 నుండి జొన్న పంటపై అంతర్జాతీయ గోష్ఠి నగరంలో జరుగుతుంది

నవంబరు 4 వరకు జరిగే ఈగోష్ఠికి ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు 27వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారు భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి పి పాల్ దీనికి అధ్యక్షత వహిస్తారు

అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్, ఫ్రాన్స్, సెనెగల్, మెక్సికో అర్జంటైనా, నైజీరియా ఉగండా: కెన్యా, మారి, థాయ్‌లాండ్ ఈజిప్టు, సూడాన్, లిబియా సిరియా యెమెన్ దేశాలకు చెందిన 40 మంది విఖ్యాత శాస్త్రజ్ఞులతోపాటు 150 మంది భారతీయ శాస్త్రజ్ఞులు కూడా ఈగోష్ఠిలో పాల్గొంటారు

జొన్నపంటపై పరిశోధన జరిపిన శాస్త్రజ్ఞులను సమన్వయపరచి, జొన్న ల ఉత్పత్తిని, వినియోగాన్ని బాగా పెంపొందించే మార్గాలు కనుగొనడం ఈ గోష్ఠి లక్ష్యం

ఉపాధ్యాయులలో కళాకారులకు ప్రోత్సాహం

హైదరాబాద్, అక్టోబర్ 26

ఉపాధ్యాయులలో కళాకారులు నటులు గాయకులు, చిత్రకారులు, శిల్పులను ప్రోత్సహించడానికై నగరంలో న్యూటిచర్స్ అసోసియేషన్ ఒక కార్యక్రమాన్ని రూపొందించింది

ఉపాధ్యాయులలో అణగారిఉన్న కళా ప్రతిభను వెలికి తీసుకొని వచ్చి వారి ప్రతిభ ప్రదర్శనకు అవకాశాలు కల్పించడానికై ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ వింగిలి ప్రభాకరరావు తెల్పారు

ఉపాధ్యాయులు కళా వ్యాసంగంలో అభిరుచిగల తమ అభిమానకళా తదితర వివరాలు తెలియజేస్తూ హైదరాబాద్, జామ్‌బాగ్ 5-2-118 ఇంటి నెంబరు శ్రీప్రభాకరరావు విరుసామాకు తెలియ జేయాలని ఆయన కోరారు.

రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ నియామకంలో జాప్యంపై విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (యు.ఎన్.ఐ)

ఆంధ్రప్రదేశ్ అధికార కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై ఎఐసిసి సభ్యుడు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి విమర్శించారు

రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు త్వరలో జరగనున్న దృష్ట్యా ఈ జాప్యం "వాంఛనీయంకాదని" ఆయన అన్నారు

అడ్‌హాక్ కమిటీని నెలకొల్పేందుకు నమర్దులెంతమందో ఉన్నారని ఆయన అన్నారు

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న "ప్రత్యేక పరిస్థితుల"దృష్ట్యా రాష్ట్రకాంగ్రెస్ నూతన ఎన్నికల సంఘం అధ్యక్షుడు ఇతర సభ్యులు వచ్చేఎన్నికలలో పోటీచేయరాదని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తే బాగుంటుందని శ్రీ ఆదినారాయణరెడ్డి అన్నారు

"ఆరోగ్యకరమైన సూత్రాలు నెలకొల్పడానికి ఇది నాందీవాచకం కాగలదు రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇది అవసరం అని నేను భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు

భారత పాకిస్తానలో పర్యటనకై ఉథాంట్‌కు యాహ్యాఖాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 26 (యు.ఎన్.ఐ)

భారత ఉపఖండంలో శాంతి నెలకొల్పడానికి సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ భారత-పాకిస్తాన్ దేశాలలో పర్యటించగలరనే ఆశాభావాన్ని యాహ్యాఖాన్ వెల్లడించారు

ఉథాంట్ ఈనెల 20వ తేదీన వ్రాసిన లేఖకు సమాధానంగా యాహ్యాఖాన్ ఈ సూచన చేసినట్టు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది

29 న యోగీశ్వర యాజవల్క్య జయంతి

హైదరాబాద్ అక్టోబర్ 26

హైదరాబాదులోని శ్రీ యాజ్ఞవల్క్య సంఘం ఆధ్వర్యంలో 29 వ తేదీ శుక్రవారంనాడు సుల్తాన్‌బజారులోనున్న శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో శ్రీ యోగీశ్వర యాజ్ఞవల్క్య జయంతి ఉత్సవములు జరుపుతున్నారు

ఉదయం 8 గంటల నుండి శ్రీ యోగీశ్వర యాజ్ఞవల్క్య పూజ రుద్రాభిషేకము తీర్థప్రసాద వినియోగం జరుగుతాయి

సాయంకాలం 6 గంటల నుండి 9 గంటల వరకు బహిరంగ సన్మాన సభలో సుప్రసిద్ధులైన పండితులు శుక్ల యజుర్వేద పారాయణం చేసారు శ్రీ యోగీశ్వర యాజ్ఞవల్క్య జీవిత బోధనలను గురించి శ్రీ దివాకర్ల వెంకటావధాని శ్రీవర్ల గణపతి శాస్త్రి తదితర ప్రముఖులు ఉపన్యసించెదరు

సన్మాన సభకు సంఘాధ్యక్షులు శ్రీ మనోహర్‌రావు కులకర్ణి అధ్యక్షత వహిస్తారు

యుద్ధం జరిగితే శత్రు భూభాగం మీదనే పోరాటం

పాక్ నియంతలకు జగజీవన్‌రామ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (యు ఎన్ ఐ)

పాకిస్తాన్‌పై దురాక్రమణగా భావించదానికి అవకాశం కల్పించే ఎట్టి చర్యను భారతదేశం గైకొనబోదని అయితే మనపై దాడిచేస్తే త్రిప్పికొట్టడం తథ్యమని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రకటించారు

భారతదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపితే శత్రు సైన్యాలను వారి భూభాగంలోకే నెట్టి, పోరాటం శత్రు భూభాగం మీదే జరిగేటట్టు చూడగలమని కూడా రక్షణ మంత్రి హెచ్చరించారు

జాతీయ రక్షణ కళాశాలలో మాట్లాడుతూ, ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ బెదరింపులు, సరిహద్దు పొడవునా పాక్ సేనల మోహరింపు దృష్ట్యా భారత దేశం రక్షణ చర్యలు గైకొనకతప్పలేదని ఆయన అన్నారు. పాకిస్తాన్ నుండి యుద్ధ ప్రమాదం ఉన్నంత కాలం సరిహద్దుల నుండి మన రక్షణ దళాలను ఉపసంహరించే ప్రసక్తే లేదని శ్రీ జగజీవన్‌రామ్ స్పష్టం చేశారు

సరిహద్దుల నుండి మన సైన్యాల ఉపసంహరణకై ప్రపంచ దేశాలు, ముఖ్యంగా అగ్రరాజ్యాలు భారత దేశంపై ఒత్తిడి తీసుకువస్తే, కోటి మంది శరణార్థులను రక్షితంగా వారివారి స్వగృహాలకు పంపించే బాధ్యత యీ దేశాలు స్వీకరించాలని చెప్పుబట్టి గలమన్నారు.

అన్ని దేశాలతోను శాంతి,మిత్రత్వాన్నే భారత దేశం కోరుతున్నదని అయితే పాకిస్తాన్ యీ విషయంలో అనుసరిస్తున్న వ్యతిరేక విధానం అందరికీ తెలిసినదేనని ఆయన అన్నారు

విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది సంఘం

సికింద్రాబాద్‌శాఖ

సికింద్రాబాద్, అక్టోబర్ 26

విద్యుచ్ఛక్తిబోర్డు సిబ్బంది సంఘం (ఐ ఎన్ టి.యు.సి) సికింద్రాబాద్‌శాఖఎన్నికలు క్లాక్‌టవర్ తోటలోజరిగినవి దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు

శ్రీ టి ఈశ్వరయ్య ఉపాధ్యక్షుడు, శ్రీ జి ఎన్ ఆచార్య ప్రధానకార్యదర్శి, శ్రీ ఏ రామయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జె నర్సింగరావు సంయుక్తకార్యదర్శి, మహమ్మద్ గౌసుద్దీన్ ప్రచారకార్యదర్శి, మల్యాలరావు కోశాధిపతి

పార్టీ అధ్యక్షుడి బాధ్యతల నుండి విముక్తికై కాకోడ్కర్ విజ్ఞప్తి

పానాజీ అక్టోబర్ 26 (యు ఎన్ ఐ)

గోవా ప్రదేశ్ అధికార కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ కాకోడ్కర్ తనను పార్టీ అధ్యక్ష బాధ్యతలనుండి విముక్తుణ్ణి చేయాలని అధిష్ఠాన వర్గాన్ని కోరానని నిన్న చెప్పారు

శ్రీకాకోడ్కర్ నిన్న ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ అధిష్ఠాన వర్గం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను సమ్మతిస్తాననీ ఈ ప్రాంతానికి అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు కూడా తనకు సమ్మతమేననీ చెప్పారు

వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే పార్టీ కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయని ఆయన చెప్పారు

యునైటెడ్ గోవన్స్ పార్టికి అధికార కాంగ్రెస్‌కూ మధ్య గత లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఒప్పందం ఇంకా అమలులో ఉందా లేదా అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పకుండా మౌనం వహించారు

వచ్చే జూన్ నెలలో సోషలిస్టుపార్టీ జాతీయ మహాసభ

పూనా, అక్టోబర్ 26 (యు.ఎన్.ఐ)

సోషలిస్టుపార్టీ జాతీయ అడ్‌హాక్ కమిటీ మూడురోజులసమావేశం నిన్నటితో ముగిసినది

పార్టీ తొలిజాతీయ మహాసభలను వచ్చే జూన్ 15వ తేదీలోగా జరపాలని నిర్ణయించారు

సభ్యులను చేర్పించే కార్యక్రమ ఏప్రిల్ 15వ తేదీలోగా పూర్తిచేస్తారు. పార్టీ ఎన్నికల ప్రణాళిక, విధానాల నిర్ణయానికై డిసెంబర్ రెండవవారంలో ఢిల్లీలో సమావేశం కావాలనికూడా నిర్ణయించారు

గోవిందుపేటలో గ్రంథాలయం స్థాపన

ఉర్మూర్, అక్టోబర్ 26

గోవిందుపేట గ్రామములో దీపావళినాడు విద్యావేత్తలు అందరు సమావేశమై గ్రామములో విజ్ఞాన విషయములు తెలుసుకొనడానికై గ్రంథాలయం స్థాపించారు ప్రస్తుతానికి దినపత్రికలు మాత్రం తెప్పించుకునే ఏర్పాటు చేసారు

సెన్సార్ వ్యవస్థలో మిళితమై పోవాలని క్రైస్తవులకు హితవు

హైదరాబాద్, అక్టోబర్ 26

భారతీయ క్రైస్తవులు దేశంలో ఉన్న సెన్సార్ వ్యవస్థలో సంపూర్ణంగా మిళితమైపోయి అందరితోకలసి దేశ శ్రేయస్సుకు పాటుపడాలని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ జగజీవనరామ్ హితవు చెప్పారు

భారత జాతీయ క్రైస్తవ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆదమ్స్ నాయకత్వాన వచ్చిన ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు

గద్వాలకు బచావత్ కమిటీ రాక

గద్వాల, అక్టోబర్ 26

కృష్ణానదీజలాల వివాద పరిష్కార ట్రిబ్యునల్ సభ్యులు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు శ్రీ ఆర్ యస్ బచావతు రాజసాన్ మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ డి యం బంధారి, అలహాబాదు హైకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ పంచాపు బహదూరు ఈనెల 20వ తేదీ బుధవారం సాయంత్రం గద్వాల సమీపంలోని గుండాల ప్రాజెక్టు ప్రదేశము పరిశీలించుటకై గద్వాలకు వచ్చినారు వీరి వెంట మైనూరరాష్ట్ర ఇంజనీయర్లుకూడ వచ్చినారు

ఈ సందర్భంలో గద్వాలపట్టణాన్ని అలంకరించారు. అతిథులకు గద్వాల తాలూకా పంచాయతీసమితి కార్యాలయములో తేనేటి విందు, గద్వాల మున్సిపల్ కార్యాలయ లో గద్వాలచీరల ప్రదర్శన కార్యక్రమము వగైరాలు ఏర్పాటు చేయబడినవి గద్వాల పట్టణంలోని అన్ని పాఠశాలలూ సాయంత్రం మూడుగంటలకే సెలవు ఇచ్చారు గద్వాలపట్టణంలోని ప్రధాన వీధులు, ఆర్చీలూ, స్వాగతసూచక వస్త్ర తోరణాలతో నిండిపోయినవి అట్టలమీద నినాదసూక్తులతాగితాలు అంటించి కమీషన్‌వారు కారులు గుండాల ప్రాజెక్టు ప్రదేశమునకు పోవుదారిలో ప్రదర్శించారు అతిథులకార్లమీద పుష్పవర్షం కురిపించేసినారు నగరంలోనిదుకాణాలు అన్నీ మూసివేయింపబడినవి ఈ కమిషన్‌వారు కర్నూలునుండి గద్వాలకు చేరుకొనేదారా మార్గమునగల ప్రతిగ్రామంవద్ద కూడా బస్సు స్టేజీలవద్ద రోడ్డు రెండుప్రక్కల బారులుగాతీరి నిలబడి కరతాళధ్వనులచేసి ట్రిబ్యునల్ సభ్యులకు అఖండస్వాగతం ఇచ్చారు.

రామన్నపేట ప్రాంతంలో రోడ్లు లేక ప్రజలకు ఇబ్బంది

రామన్నపేట, అక్టోబర్ 26

నన్నకారు రైతులు వ్యవసాయకూలీల అభివృద్ధి పథకము క్రింద రామన్నపేట సమితి ప్రాంతములో రోడ్లను నిర్మించుటకు బ్లాకు కాంగ్రెస్‌కమిటి కొన్ని సూచనలు చేసింది ఈ సమావేశానికి శ్రీ ఎ మనోహర్ అధ్యక్షత వహించారు. మునిపంపుల నుండి పిట్యాల (అంతర్రాష్ట్ర రోడ్డు) వీడుమైళ్ళ ఈ రోడ్డు మునిపంపులనుండి ఇస్కిళ్ళదత్త దూరు పనిపాకల నుండి పిట్యాలవరకు నిర్మించారు

పంకామిడి నుండి కొయ్యలగూడెము ఎనిమిది మైళ్ళ యీరోడ్డు పంకామిడి, దంతూరు, జిజులక్‌పల్లి, దోనగూడెం, అంతమ్మగూడెం యెల్లగిరినుండి కొయ్యలగూడెం వరకు నిర్మించాలి

మల్కాపురంనుండి మైలారం ఐదు మైళ్ళ యీరోడ్డు రామన్నపేట సమితిలోని మల్కాపురంలో నాలుగుమైళ్ళు, హైద్రాబాద్‌జిల్లా కృష్ణాపట్నము సమితిలో మైలారం గ్రామమువరకు ఒకమైలు ఉంటుంది యీరోడ్డు బాలాకీలకమైనది

నీర్నేముల నుండి లష్మాపురం మూడు మైళ్ళరోడ్డు నిర్మాణం వచ్చిన సమితిఏనాడో మంజూరుచేసినది కానీ నిధుల కొరతవలన ఆగిపోయిన యీ రోడ్డును జిల్లాపరిషత్తులే పూనినవారణ పథకముక్రింద చేపట్టాలని సూచించారు

చిట్యాల గ్రామములో పాలశీతలకేంద్రం నిర్మించబడినది పరిసర గ్రామాలలో పాలు సేకరణ కేంద్రములు ఏర్పాటు చాల చురుగ్గా జరుగుతున్నది వీటికి తగు డబ్బు సమకూర్చుటకు ప్రభుత్వంచర్య గైకొనాలి కెనరా బ్యాంకు లాంటి బ్యాంకులశాఖ చిట్యాలలో ఏర్పాటు చేసి పాడిపరిశ్రమ అభివృద్ధి గురించి విరివిగా అప్పులు ఇప్పించుటకు చర్యలు గైకొనాలి

ఈజిప్టు మాజీనాయకులపై విచారణ పూర్తి

డిసెంబర్ తొమ్మిదవ తేదీన తీర్పు వెల్లడి

కైరో, అక్టోబర్ 26 (పిటిఐ)

ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్ర పన్నారనే ఆరోపణపై తొంబది మంది విచారణ పూర్తి అయినదని, డిసెంబర్ తొమ్మిదవ తేదీన తీర్పును వెల్లడి చేస్తారని కైరో రేడియో వెల్లడి చేసింది ఈ విచారణ జరిగిన వారిలో మాజీ ఉపాధ్యక్షులు అలీసబ్రీ ఉన్నారు ఈ నిందితులనందరిని రహస్యంగా విచారించారు.

మాజీ మంత్రి జనరల్ మహ్మద్‌ఫౌజి సైనిక న్యాయస్థానం బహిరంగంగా విచారించుతుంది

గౌహతిలో సైనిక అధికారికి కత్తిపోట్లు

గౌహతి, అక్టోబర్ 26 (పి టి ఐ)

సైనిక రైల్వేస్టేషన్ సమీపంలో కోపోద్రిక్తులైన సుమారు వంద మంది ఒక సైనికాధికారి కారుపై దాడిచేసి ఆయనను కత్తితో కడుపులో పొడిచారు మరొక సైనికాధికారిని ట్రక్ డ్రైవరును తీవ్రంగా కొట్టారు

గాయాలు తగిలిన వారిని సైనిక ఆసుపత్రిలో చేర్చారు

ఈ సంఘటనకు కారణం తెలియ లేదు ఇచ్చారు.

రాజధానీ ఎక్స్‌ప్రెస్ పడగొట్టడానికి విద్రోహుల యత్నం

రైల్వే అధికారి వివరణ

కాన్పూర్, అక్టోబరు 26 (యు.ఎన్ ఐ)

ఈనెల 24వ తేదీన అంబియాపూర్ రాజధానీ ఎక్స్‌ప్రెస్‌ను పడగొట్టడానికి జరిగిన యత్నం విద్రోహుల చర్యయేనని రైల్వే అధికారి తెలియ చేసారు

రైల్వేఉన్నతాధికారులు ధర్యాప్తు కొనసాగిస్తున్నారు.

Prabhat
నేడు, రేపు ఉ: 11-30 ఆట
మా మంచి అక్కయ్య
కె. ఆర్ విజయ, శోభన్‌బాబు, రాంతారాపు రాజ్‌బాబు, రమాప్రభ. పద్మనాభం, రమణారెడ్డి

రహత్
ప్రతి రోజు ఉదయం 10-30 గం.
బస్తీలో భూతం
(ఈస్ట్‌మన్ కలర్)
తా: శ్రీశంకర్, కె. ఆర్. విజయ, నగేష్, జావర్ సీతారామన్.
స్త్రీలకు ప్రత్యేక తరగతి 50 పై.

నేడే చూడండి నేడే చూడండి



విజయలక్ష్మి అమీర్‌పేట్ రామా అచ్చర్ మొహియుద్దీన్ టాకీసు గంగావతి
శ్రీనివాస్ రామచంద్రాపూర్ నాగేశ్వర్ కొత్తగూడెం లక్ష్మి యాదగిరిగుట్ట
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9 30

6వ సంయుక్త వారం

వెంకటేశ ఎయిర్‌కండిషన్డు-హైదరాబాదు చిత్రాణి సికిందరాబాదు
రోజూ: 2-30, 6-00, 9-00.
లక్ష్మీ-వరంగల్ ప్రభాత్-ఖమ్మం
నవయుగ రిలీజ్

అక్టోబర్ 29 తేదీ శుక్రవారం రోజు విడుదల

భప్పీసోని ప్రొడక్షన్స్
ప్రీతమ్
(ఈస్టుమన్ కలర్)
షమ్మీకపూర్, లీనాచందావర్కార్, వినోద్‌ఖన్నా మహమూద్
నిర్మాత దర్శకుడు భప్పీసోనీ
సంగీతం: శంకర్ జైకిషన్
దిల్షాద్ హైదరాబాద్ స్కైలైన్ ఖమ్మం సుధ కరీంనగర్ కల్పన కరీంనగర్
శుక్ర, శని, ఆది 4 ఆటలు 12 30, 3-30, 6-30, 9-20
ముందుగా మీ సీట్లను రిజర్వు చేసుకోండి
దిల్షాద్ అండ్ స్కైలైన్
ఉ: 11-00 నుండి 1-00 గంట
---ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్
దిల్షాద్: స్కైలైన్‌లో రేపురాత్రి 9-30కు బారిటి ప్రీమియర్ షో

11వ సంయుక్త వారం

బసంత్-హైదరాబాద్ అంజలి-సికిందరాబాద్
రోజూ 3 ఆటలు: 2-30 6 30 9 30 రోజూ 3ఆటలు: 2-15 6-15, 9-30
దుర్గ వరంగల్ రమేష్ నిజామాబాద్ సత్యరాజ్ మహబూబ్‌నగర్ వెంకటలక్ష్మి ఖమ్మం